RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 288 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 01, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ నిరోధక చర్యలు



- ప్రీతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని గవర్నర్ ఆదేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** డాక్టర్ ప్రీతి ఘటనతో మెడికల్ కాలేజీలపై గవర్నర్ తమిళి సై దృష్టి సారించారు. డాక్టర్ ప్రీతి ఆరోగ్యం సరిగా లేదని సమాచారం ఇచ్చిన కాళోజీ హెల్త్ సైన్సెస్ యూనివర్సిటీ

మిగతా... 2లో



## దేశంలో అగ్రభాగాన సిరిసిల్ల బిడ్డలు

- 2వేల మంది ఇంటర్ విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ
- పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలన్న మంత్రికెటిఆర్

**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** రాజన్నసిరిసిల్ల బిడ్డలు రాష్ట్రంలో, దేశంలో అగ్రభాగాన ఉన్నారంటే మీ తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులైనా తామంతా గర్వపడుతాం అని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాబోయే మూడు నెలలు బాగా కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. గిఫ్ట్ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పరిధిలో 2వేలమంది ఇంటర్ విద్యార్థులకు కేటీఆర్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ ట్యాబ్‌లను సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని కేటీఆర్ సూచించారు. చదువుల కోసం వాడండి.

మిగతా... 2లో

## ప్రజలకు మరింత చేరువగా డిజిటల్ సేవలు

- ప్రజాజీవితంలో సాంకేతికతదే తొలి ప్రాధాన్యం
- 2024 కల్లా ఏఐ ఆధారిత రంగాల్లో దేశం అభివృద్ధి
- ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పది సమస్యల దృష్టి
- బడ్జెట్ అనంతరం వెబ్‌నార్‌లో మాట్లాడిన మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** దేశ పౌరుల జీవితాలను మార్చడంలో సాంకేతికత చాలా అవసరం పడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్ యూజ్ టెక్నాలజీ అనే అంశంపై బడ్జెట్ అనంతర వెబ్‌నార్‌లో మాట్లాడిన మోడీ.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి పరిష్కరించగల పది సమస్యలను పౌరులు గుర్తించాలని కోరారు. వన్ నేషన్ వన్ రేషన్, ఆరోగ్య సేతు, మీసేవ, ఈ సేవ కేంద్రాలు ప్రభుత్వంతో ప్రజల కమ్యూనికేషన్‌ను సులభం చేశాయన్నారు. 2024 కల్లా ఏఐ ఆధారిత రంగాల్లో దేశం అభివృద్ధి సాధిస్తుందని ధీమా

మిగతా... 2లో

## ఎల్లారెడ్డిపేటలో అధునాతన సంరక్షణ కేంద్రం

- కలెక్టర్‌ను అభినందించిన మంత్రి కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం వయో వృద్ధులతో కలిసి కేటీఆర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వృద్ధుల సంరక్షణ కేంద్రం చాలా బాగుందని ప్రశంసించారు. సౌలత్‌లు చాలా బాగున్నాయని పేర్కొన్నారు. మలిసంధ్యలో ఆదరణకు నోచుకోలేక నిలువనీడ కరువవుతున్న వృద్ధులకు చివరి దశలో ఆత్మగౌరవంతో

మిగతా... 2లో



## ఆప్ మంత్రుల రాజీనామాలు

- సత్యేంద్రజైన్, సిసోడియాల రాజీనామాలు ఆమోదం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** వరుస ఎదరుదెబ్బలు తింటున్న ఆప్‌లో మరో సంక్షోభం తలెత్తింది. అవినీతి ఎదుర్కొంటున్న ఆప్ మంత్రులు రాజీనామా చేశారు. జైల్లో ఉన్న సత్యేంద్ర జైన్, సిబై కస్టడీలో ఉన్న సిసోడియాలు మంగళవారం సాయంత్రం రాజీనామాలు చేశారు. వీరి రాజీనామాలను సిఎం అరవింద్ కేజ్రీవాల్ ఆమోదించారు. సిబిఐ అరెస్ట్‌తో ఢిల్లీ డిప్యూటీ సీఎంగా ఉన్న మనీష్ సిసోడియా పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు మరో మంత్రి సత్యేంద్ర జైన్ సైతం పదవిని వదులుకున్నారు. వారిద్దరి రాజీనామాలను సీఎం అరవింద్

మిగతా... 2లో




## మనీష్ సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు

- సిబై అరెస్ట్‌పై జోక్యం చేసుకోలేమన్న సుప్రీం
- హైకోర్టుకే వెళ్లాలని సిసోడియాకు సూచన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** మద్యం పాలసీ కుంభకోణం కేసులో సీబీఐ కస్టడీలో ఉన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. సీబీఐ అరెస్ట్ వ్యవహారంలో తాము జోక్యం చేసుకోబోమని, హైకోర్టుకు వెళ్లాలని

మిగతా... 2లో



## నేడు తిమ్మాపూర్ బ్రహ్మోత్సవాలకు కెసిఆర్

- నేటి పర్యటనతో అధికారుల ఏర్పాట్లు
- ఉత్సవాల్లో పూజలు నిర్వహించిన పోచారం దంపతులు

**కామారెడ్డి,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు బుధవారం కామారెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బీర్కుర్ మండలం తిమ్మాపూర్ లో తెలంగాణ తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు హాజరవు తారని సీఎం కార్యాలయ అధికారులు కామారెడ్డి జిల్లా అధికారులకు సమాచారం పంపారు. సీఎం బుధవారం ఉదయం 10 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి ఉదయం 10.40 గంటలకు బాన్సువాడకు చేరుకుంటారని

మిగతా... 2లో



## శాతవాహన హైస్కూల్‌లో సైన్స్ డే వేడుకలు

**జగిత్యాల, ఫిబ్రవరి 28 (ప్రజా మంటలు):** స్థానిక శాతవాహన ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకొన్నారు. వివిధ తరగతుల పిల్లలు వారి వారి సామర్థ్యం మేర, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో అనేక రకాల అంశాలను ప్రదర్శించారు. పెరిగిపోతున్న కాలుష్యం ఎలా నివారించాలో, రసాయన ఎరువులు లేకుండా, భూమి పాడుకాకుండా పంటలు ఎలా పండించుకోవాలో విద్యార్థులు సోదాహరణంగా వివరించారు.

మిగతా... 5లో

## కమలదళానికి చేరిన గులాబీ నేత బోగ శ్రావణి

తీరం చేరిన రెండు నెలల ఆరాటం


జగిత్యాల బిజేపి రాజకీయాలలో కొత్త ఉత్సాహం



**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజా మంటలు):** జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ గా మూడేళ్లపాటు పదవి బాధ్యతలు నిర్వహించిన బగ శ్రావణి-ప్రవీణ్ భరాశకు రాజీనామా చేసిన రెండు వారాల్లోనే అందరూ అనుకొన్నట్లుగా, కమలదళంలోకి చేరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే పై తీవ్ర ఆరోపణలు చేసి, చైర్పర్సన్ పదవికి రాజీనామా చేసిన బోగా శ్రావణి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీలో హోమ్ మంత్రి అమిత శా సమక్షంలో బిజేపిలో చేరుతున్నారు. బిజేపి ఈమెకే టిక్కట్టు ఇస్తే జగిత్యాల నియోజకవర్గం నుండి పోటీ చేసే మొదటి మహిళా అభ్యర్థి బగ శ్రావణి రికార్డులలో ఎక్కుతుంది. జగిత్యాల జిల్లాలో గతంలో మెటుపల్లి నియోజక వర్గం నుండి వద్దేపల్లి లక్ష్మీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 1982 లో పోటీ చేసి ఓడిపోయింది. ఇంతవరకు జగిత్యాల నియోజకవర్గంలో ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటూ, ఒక ఉన్నత పదవిలో ఉన్న వారు భారాస నుండి బిజేపిలోకి చేరుతున్న మొదటి నాయకురాలు బగ శ్రావణి కావడం స్థానిక రాజకీయాల్లో ఆసక్తిరేపుతుంది. పద్మశాలి వర్గానికి చెందిన బగ శ్రావణి రాబోయే ఎన్నికల్లో పోటీచేయాలని ఆశిస్తున్నట్లు, దానికి బిజేపి అధిష్టానం సుముఖంగా ఉన్నట్లు, ఆ మేరకు గత వారం శ్రావణిని ఆమె ఇంట్లో కలిసియా చెరికాల కమిటీ

మిగతా... 2లో

## ప్రజానాడి







## కవితకు నోటీసులపై ఎందుకు స్పందించలేదు

- కెసిఆర్‌ను ప్రశ్నించిన బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** లిక్కర్ కేసులో మనీష్ సిసోడియాను అరెస్టు చేస్తే బీజేపీకి ఏంటి సంబంధం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. లిక్కర్ కేసులో తాము ఎలాంటి చర్చ జరుపలేదన్నారు. మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేస్తే కేసీఆర్ స్పందించాడు కాని.. కవితకు సీబీఐ నోటీసులిస్తే కేసీఆర్ ఎందుకు స్పందించలేదని బండి సంజయ్ నిలదీశారు. లిక్కర్ కేసులో కవితకు సంబంధాలు ఉన్నాయని సీబీఐ ఛార్జ్‌షీటులో పేర్కొందని ఆయన గుర్తు చేశారు. అవినీతి పనులు చేస్తే చట్టానికి ఎవరూ అతీతం కాదన్నారు. ప్రజా సమస్యలపై బీజేపీ ఆందోళన చేపట్టనుందని

మిగతా... 2లో



## కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లుతో యూనివర్సిటీల్లో తక్షణం అధ్యాపక ఖాళీలను భర్తీ చేస్తాం

- తక్షణం 1,062 అధ్యాపక పోస్టుల భర్తీ
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్

**హైదరాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజా మంటలు):** రాష్ట్ర గవర్నర్ వద్ద గత ఐదు నెలల నుంచి పెండింగ్ లో ఉన్న రాష్ట్రంలోని యూనివర్సిటీల కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లు ఆమోదం పొందగానే, రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు1,062 ఖాళీలను తక్షణం భర్తీ చేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ లో ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ( ఔటా ) ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, జేఎన్టీయూ, ఆచార్య జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ( 11 ) యూనివర్సిటీల అధ్యాపక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ప్రధానంగా ఉన్న పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీల కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో, మండలిలో ఆమోదించి రాజముద్ర కోసం గవర్నర్ కు పంపగా.. గత ఐదు నెలలుగా

మిగతా... 2లో

## భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్

- ఒక్కరోజే గణనీయంగా పెరిగిన వాడకం
- 37శాతం వ్యవసాయానికే వినియోగం
- ట్రాన్స్‌కో జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. వేసవి సమీపిస్తున్న తరుణంలో డిమాండ్ భారీగా పెరిగినట్లు అంచనా. ఇది రోజు రోజుకు మరింత పెరుగుతున్నది. తెలంగాణ చరిత్రలోనే తొలిసారిగా ఎన్నడూ లేని విధంగా రికార్డుస్థాయిలో మంగళవారం డిమాండ్ ఏర్పడింది. మధ్యాహ్నం సమయంలో అత్యధికంగా 14,794 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. గతేడాది ఇదే రోజున గరిష్ఠంగా 12,966 మెగావాట్ల వినియోగం ఉండడం గమనార్హం. రాబోయే రోజుల్లో కరెంటు వినియోగానికి మరింత డిమాండ్ ఉండే అవకాశం ఉందని ట్రాన్స్‌కో అధికారులు భావిస్తున్నారు. పెరిగిన సాగు

మిగతా... 2లో

# దేశంలో అగ్రభాగాన సిరిసిల్ల బిడ్డలు

**మొదటి పేజీ తరువాయి..**

ఇందులో ఇంటర్నెట్ పెట్టి ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్ పెట్టి అడ్డమైన కార్యక్రమాలు చేయకండి. అంటే వాటితో టైం వేస్ట్ చేయకండి. వేరే విషయం కాదు. మంచిగా చదువుకొని ఐఐటీ, నీట్ ఎంట్రెన్స్‌లతో పాటు ఇతర రంగాల్లో మంచి ర్యాంకులు సాధించండి. ప్రపచంతో పోటీ పడే పౌరులుగా తయారు కావాలనే ఉద్దేశంతోనే మీకు ఈ ట్యాబ్‌లు అందజేస్తున్నాం. వేములవాడ నియోజకవర్గానికి కూడా తప్పకుండా 3 వేల ట్యాబ్‌లు అందిస్తాం. రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి ర్యాంకులు సాధిస్తే తమకు తృప్తి కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. గిఫ్టఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిన్నారి తమ్ముళ్లు, చెల్లెళ్ల ముఖాల్లో చిరునవ్వులు చూడాలని ఆకాష్ బై జూస్ సాఫ్ట్‌వేర్ ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. ఈ ట్యాబ్‌ల ద్వారా పోటీ పరీక్షలకు ఉపయోగపడే మెటిరీయల్‌ను అందజేస్తున్నాం. బయట కంటే ఈ ట్యాబ్ విలువ రూ. 10 వేలు అవుతుంది. మెటిరీయల్ విలువ రూ. 75 వేలు అవుతుంది. అంటే ఒక్కో ట్యాబ్ విలువ రూ. 86 వేలు.. దీన్ని ఉచితంగా మీ చేతుల్లో పెడుతున్నాం. మీరు బాగా చదువుకుంటే.. మేమంతా సంతోషపడుతాం. గర్వపడుతాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జిల్లాలోని పాఠశాలలను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దబోతున్నాం అని పేర్కొన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద గంభీరావుపేటలో కేజీ టు పీజీ క్యాంపస్‌ను ప్రారంభించుకున్నాం. రాబోయే రోజుల్లో 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దడంతో పాటు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తామన్నారు. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువస్తున్నాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.ఎల్లారెడ్డిపేట పాఠశాల రూ. 7 కోట్లతో అద్భుతంగా తయారవుతోంది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. రాబోయే 2, 3 నెలల్లోనే ఆ పాఠశాలను ప్రారంభిచుకుందాం అని చెప్పారు. పాఠశాల గొప్పగా తయరవుతోంది. కానీ జూనియర్ కాలేజీ గ్రౌండ్ అనుకున్నట్టు లేదు. ఈ గ్రౌండ్‌ను మినీ స్టేడియంగా తీర్చిదిద్దుతాం అని స్పష్టం చేశారు. వేణుగోపాలస్వామి ఆలయాన్ని రూ. 2 కోట్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం అని చెప్పారు.

# గ్రూప్ 2 పరీక్ష తేదీల ప్రకటన

## ఆగష్టు 29, 30 తేదీలలో గ్రూప్ 2 పరీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు): తెలంగాణలో గ్రూప్ 2 పరీక్ష తేదీలను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఆగష్టు 29, 30 తేదీలలో గ్రూప్ 2 పరీక్ష జరగనుంది. మొత్తం 783 పోస్టులకుగానూ రాష్ట్ర వ్యాప్తంగా.. 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇక పరీక్షకు వారం రోజుల ముందే హాల్ టికెట్లను టీఎస్?పీఎస్సీ అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. ఈ ఏడాది జనవరి 18 నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు ప్రారంభం కాగా.. చివరి మూడు రోజుల్లోనూ ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. 783 పోస్టుల కోసం గతేడాది డిసెంబర్ 29న టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా.. జనవరి 18 నుంచి దరఖాస్తులు స్వీకరించింది. గ్రూప్-2 ఉద్యోగాల కోసం 5,51,943 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పోస్టుకు 705 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## ప్రీతి బతకాలని కోరుకున్న

# వారిలో నేనూ ఉన్నా

### తల్లిగా నాకూ ఆ బాధ తెలుసన్న ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు): మెడికో ప్రీతి మృతిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వైద్య విద్యార్థిని మృతితో తల్లిగా తాను ఎంతో మనో వేదనకు గురయ్యానన్నారు. ఈ మేరకు మంగళవారం ట్విట్టర్ వేదికగా ప్రీతి మృతికి సంతాపం



సంతాపం ప్రకటిస్తూ.. తల్లిదండ్రులకు లేఖ రాశారు. 'ప్రీతి కోలుకోవాలని గత మూడు రోజులుగా కోరుకున్న కోట్లాది మందిలో నేనూ ఒకరిని. ఎన్నో కష్టాలకోర్చి పీజీ వైద్య విద్యను అభ్యసిస్తున్న ప్రీతికి ఇలా జరగడం జీర్ణించుకోలేకపోతున్నాను. చదువుకుని సమాజానికి సేవ చేయాలన్న తపన, పట్టుదల మెండుగా ఉన్న ప్రీతికి ఇలా జరగడం దురదృష్టకరం. కడుపుకోత అనుభవిస్తున్న మీకు ఎంత ఓదార్పు ఇవ్వాలని ప్రయత్నం చేసినా అది చాలా తక్కువే అవుతుంది. ఏ తల్లిదండ్రులకు కూడా రాకూడని పరిస్థితి ఇది. మీ కుటుం బానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. మీ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. ప్రీతి మరణానికి కారణమైన దోషులను రాష్ట్ర ప్రభుత్వం వదిలిపెట్టబోదని మీకు హామీ ఇస్తున్నాం. ఇలాంటి సంఘటనలు ఇకపై పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది. యావత్ రాష్ట్ర ప్రజలు మీ వెంటే ఉన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో భగవంతుడు మీకు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. ప్రీతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతున్నాను' అని కవిత పేర్కొన్నారు.

FORM IV

Statement about ownership and other particulars about "PRAJA MANTALU" DAILY newspaper.

1. Place of publication : JAGTIAL
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : V.Narsingam

Nationality : Indian
Address : 6-6-206, Padma Nagar, JAGTIAL 505327

4. Publisher's Name : V.Narsingam

Nationality : Indian
Address : 6-6-206, Padma Nagar, JAGTIAL 505327

5. Editor's Name : Ch.V.Prabhakar Rao

Nationality : Indian
Address : 6-6-206, Padma Nagar, JAGTIAL 505327

6. Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. Ch.V.Prabhakar Rao

I, V.Narsingam, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date 28-02-2023 Signature of Publisher

# భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్

**మొదటి పేజీ తరువాయి..**

విస్తీర్ణం, పారిశ్రామిక అవసరాల వల్ల డిమాండ్‌కు కారణాలు పేర్కొం టున్నారు. అయితే, మొత్తం విద్యుత్ వినియోగంలో వ్యవసాయానికే



37శాతం వినియోగిస్తున్న రాష్ట్రంగా నిలిచిందని అధికారులు తెలిపారు. ఇంతకు ముందు వ్యవసాయానికే కేవలం 35శాతమే వినియోగించే వారని పేర్కొంటున్నారు. వేసవికాలం సమీపిస్తుండడంతో డిమాండ్ పెరిగి 37శాతానికి పెరిగినట్లు అంచనా వేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పంటలకు నీటిని అందించడం పెరిగిందని, అలాగే ఉద్యాన పంటలకు సైతం నీటి వాడకం ఎక్కువైందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బోరుబావులపైనే ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో విద్యుత్ డిమాండ్ ఎక్కువైందని అధికారులు పేర్కొంటున్నారు. రబీ సీజన్‌లో దాదాపు 16వేల మెగావాట్లకుపైగా డిమాండ్ వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. డిమాండ్ ఎంత వచ్చినా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ వినియోగం నమోదయిందని ట్రాన్స్‌కో జెన్కో సీఎండీ ప్రభాకర్ రావు తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి తెలంగాణలో తొలిసారిగా రికార్డ్ స్థాయిలో ఇవాళ విద్యుత్ డిమాండ్ నమోదు కావటం విశేషమన్నారు. సాగు విస్తీర్ణం పెరగడం, రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలు పెరగడంతో విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు. గతేడాది మార్చిలో 14,160 మెగా వాట్ల అత్యధిక విద్యుత్ వినియోగం కాగా..ఈ సారి డిసెంబర్ లోనే ఆ రికార్డ్ ను అధిగమించి 14,501 మెగా వాట్ల విద్యుత్ నమోదయ్యిందని అన్నారు. మొత్తం విద్యుత్ వినియోగంలో సౌత్‌లో తమిళనాడు మొదటి స్థానంలో ఉండగా తెలంగాణ రెండో స్థానంలో ఉందని సీఎండీ ప్రభాకర్ రావు తెలిపారు. మొత్తం విద్యుత్ వినియోగంలో 37 శాతం వ్యవసాయ రంగానికే వాడుతున్నారని చెప్పారు. దేశంలో వ్యవసాయ రంగానికి అత్యధిక విద్యుత్ వినియోగిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. డిమాండ్ ఎంత వచ్చినా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు.

# మనీష్ సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు

**మొదటి పేజీ తరువాయి..**

సూచించింది. అంతకు ముందు తన అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ సిసోడియా సుప్రీం తలుపు తట్టారు. సిసోడియా పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ధర్మాసనం విచారణ జరిపింది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సిసోడియా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. దీనిపై తదుపరి విచారణకు నిరాకరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు అవినీతి కిందకు వస్తుందని సుప్రీంకోర్టు పేర్కొంది. దీనిపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీబీఐ తనపై చేసిన ఆరోపణలతో తనకు ఎలాంటి సంబంధం లేదని సిసోడియా సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ కేసు విచారణపై స్టే ఇచ్చి..తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. అయితే సుప్రీంకోర్టు దీనికి నిరాకరించింది. మనీశ్ సిసోడియా పిటిషన్‌పై మంగళవారం మధ్యాహ్నంసుప్రీంకోర్టు విచారణ జరిపింది. 30 నిమిషాల విచారణ తర్వాత కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుపై తాము తాము విచారణ చేయబోమని సిసోడియాకు సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ కేసు అవినీతి కిందకు వస్తుంది కాబట్టి...ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సూచించింది. అయితే గతంలో వినోద్ దువా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సిసోడియా తరఫు లాయర్ అభిషేక్ మనుసింఘ్వీ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం... దానికి ఈ కేసుకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది. మనీష్ సిసోడియాను ఆదివారం అరెస్టు చేసిన సీబీఐ.. సోమవారం కోర్టు ముందు హాజరు పర్చింది. దీంతో సీబీఐ కోర్టు సిసోడియాను 5 రోజుల సీబీఐ కస్టడీకి పంపింది. మనీష్ సిసోడియాను ఐపీసీ 120 బి, 477 ఎ, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 కింద అరెస్టు చేశారు. ఈ క్రమంలో సీబీఐ రౌస్ అవెన్యూ కోర్టు సిసోడియాకు ఐదురోజుల రిమాండ్ విధించింది. మార్చి 4 వరకు కస్టడీకి అప్పగించింది. ఢిల్లీ ప్రభుత్వ మద్యం విధాన రూపకల్పన, అమలులో అవకతవకల వ్యవహారంపై దర్యాప్తులో భాగంగా ఆదివారం సాయంత్రం సిసోడియాను అరెస్టు చేసింది. సోమవారం ఆయన్ను రౌజ్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. దర్యాప్తు సమయంలో పొంతనలేని సమాధానాలు చెప్పారని, తమ వద్ద ఉన్న ఆధారాలకు ఆయన చెబుతున్న సమాధానాలకు సరిపోలడం లేదని సీబీఐ అధికారులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మద్యం విధానం కోసం రూపొందించిన ముసాయిదా నోటీసుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలను సిసోడియా తొలగించారని ఆరోపించారు. తమ ప్రశ్నలకు దాటవేత ధోరణిలో సమాధానాలు ఇస్తున్నారని తెలిపారు. ఈ కేసు దర్యాప్తు ముందుకెళ్లాలంటే ఆయన్ను ఐదు రోజుల కస్టడీకి అప్పగించాలని కోరారు. సిసోడియా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో మార్పులను లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదించారని, సీబీఐ మాత్రం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వెంట పడుతోందని తెలిపారు. సిసోడియాకు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలూ లేవన్నారు. కస్టడీకి ఇవ్వాలన్న సీబీఐ అభ్యర్థనను వ్యతిరేకించారు. అయితే ఈ కేసు విచారణ సమర్థంగా జరగాలంటే సిసోడియా కస్టడీ అవసరమని సీబీఐ తరఫు న్యాయవాది తెలిపారు. తన ప్రమేయం ఏమీ లేదని సిసోడియా చెబుతున్నారని.. దర్యాప్తులో మాత్రం ఆయన వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకున్నట్లు తేలిందని వెల్లడించారు. ఈ క్రమంలో మార్చి 4 వరకు ఆయన్ను సీబీఐ కస్టడీకి అనుమతి ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆప్ శ్రేణుల ఆందోళనల నేపథ్యంలో భారీ భద్రత నడుమ సిసోడియాను కోర్టుకు తీసుకెళ్లారు. సిసోడియా అరెస్టును నిరసిస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. సోమవారాన్ని బ్లాక్ డేగా పేర్కొన్నారు. బీజేపీ ప్రధాన కార్యాలయం ఎదుట ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు ఆందోళన చేపట్టారు. ఢిల్లీ సహా పంజాబ్, ఒడిసా, జమ్మూకశ్మీర్ తదితర రాష్ట్రాలు, కొన్ని ఇతర నగరాల్లోనూ ఆప్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్‌లోనూ ఆప్ నాయకులు బీజేపీ కార్యాలయ ముట్టడికి యత్నించారు. సిసోడియా అరెస్టును ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ప్రకటించారు. కేంద్రంలోని బీజేపీ సర్కారు ఉద్దేశపూర్వకం గానే ఆయన్ను సీబీఐ ద్వారా అరెస్టు చేయించిం దన్నారు. ఈ చర్య ప్రధాని మోదీకి, అదానీకి మధ్య ఉన్న సంబంధం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిందే తప్ప మరొకటి కాదన్నారు. ఢిల్లీ మద్యం కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత కేసీఆర్ స్పందించడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో తన అరెస్టును సిసిఓడియా సవాల్ చేస్తూ సుప్రీంలో పిటిషన్ వేయగా కోర్టు మంగగళవారం విచారించింది.

# ప్రజలకు మరింత చేరువగా డిజిటల్ సేవలు

**మొదటి పేజీ తరువాయి..**

వ్యక్తం చేశారు. వైద్య, విద్య, వ్యవసాయం పరిశ్రమల్లో 5జీ, ఏఐ విస్తరణ అవసరమని, డిజిలాకర్ వంటి సేవలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న వ్యాపారులకు, వీధి వ్యాపారుల కోసం జెమ్ పోర్టల్, రైతుల అనుసంధానం కోసం ఈ-నామ్ ని తీసుకొచ్చా మన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యల్లో కృత్రిమ మేధాశక్తి తో పరిష్కరించగలిగిన 10 సమస్యలను గుర్తించాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాధించడానికి టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయా లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిన్న తరహా వ్యాపార సంస్థలు నిబంధనలను పాటించడం కోసం చేయవలసిన ఖర్చులను తన ప్రభుత్వం తగ్గించాలనుకుంటోందని తెలిపారు. తొలగించదగిన అనవసరమైన ఖర్చుల జాబితాను తయారు చేయాలని పారిశ్రామిక రంగాన్ని కోరారు. తన ప్రభుత్వం ఇప్పటి వరకు 40,000 కాంప్లియెన్స్ కాస్ట్‌లను తొలగించిందని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయన్నారు. ప్రజల జీవితాల్లో నాణ్యమైన మేలు రకపు మార్పులను తీసుకొచ్చే విధంగా టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. పన్ను విధింపు, చెల్లింపు, మదింపు విధానాలను సంస్కరించినట్లు తెలిపారు. వ్యక్తులు సుదూరంగా ఉంటూ, ప్రత్యక్షంగా హాజర వ్వాల్సిన అవసరం లేకుండా పని చేసేలా దీనిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఈ విధానాలు ఉపయోగపడతాయన్నారు. ఒక దేశం-ఒకే రేషన్ పథకానికి కూడా ప్రాతిపదిక టెక్నాలజీయేనని చెప్పారు.

## కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లుతో యూనివర్సిటీల్లో తక్షణం

# అధ్యాపక ఖాళీలను భర్తీ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లు రాజ్ భవన్‌లో పెండింగ్ లో ఉందని, ఈ బిల్లు పై గవర్నర్ ఆమోదం లభించగానే ఇప్పటికే ప్రకటించిన 1,062 అధ్యాపక ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రక్రియను ప్రారంభిస్తామని, ఈ పోస్టులకు అదనంగా మరో వేయి అధ్యాపక పోస్టులను మంజూరు చేసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని వినోద్ కుమార్ వెల్లడించారు.

దాదాపు రెండు వేల పైచిలుకు అధ్యాపక పోస్టులు భర్తీ అయితే, రానున్న రెండు దశాబ్దాల వరకు రాష్ట్రంలోని యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత లేకుండా విద్యాభ్యాసం సాఫీగా సాగుతుందని, రాష్ట్రంలోని యూనివర్సిటీలలో ఉన్న పలు అంశాలను, ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల సీ.పీ.ఎస్, ఏరియర్స్ అంశాలను, టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వినోద్ కుమార్ హామీనిచ్చారు. ఔటా వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జీ. మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఔటా నాయకులు సరస్వతమ్మ, రాధాకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కమలదళానికి చేరిన

# గులాబీ నేత బోగ శ్రావణి

**(మొదటి పేజీ తరువాయి)**

అధ్యక్షులు ఈటల రాజేందర్ హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో జగిత్యాల నియోజక వర్గం నుండి జి రాజేశం గౌడ్,ఎల్, రమణ లు బిసి సామాజిక వర్గం నుండి గెలిచినా, మొదటి నుండి ఈ నియోజకవర్గంలో అగ్రవర్ణాలదే పట్టుగా ఉంది. తెలుగు దేశం వచ్చే వరకు ఒక్క 1952 లో బద్దం రెడ్డి పిడిఎఫ్ నుండి గెలవడం తప్ప, 1983 లో తెలుగుదేశం పార్టీ వచ్చే వరకు వెలమ సామాజిక వర్గానిదే ఈ నియోజకవర్గం. తెలుగు దేశం నుండి మొదటిసారి పోటీచేసిన జీవన రెడ్డి గెలుపొందగా, ఆ తరువాత 1985 లో గౌడ సామాజిక వర్గానికి చెందిన ఫయజేశాం గౌడ్ గెలుపొందారు. తరువాతి ఎన్నికల్లో జీవన రెడ్డి, ఆ తరువాత పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఎల్ రమణ గెలుపొందాడు. తెరాస వచ్చేవరకు ఒకసారి జీవన రెడ్డి ఒకసారి ఎవరో ఇతరులు ఒకసారి అన్నట్లుగా గెలుస్తున్నారు.

2014 లో జీవన రెడ్డి పై ఓడిపోయిన సంజయ్ కుమార్, 2018 లో గెలిచాడు. గతంలో ఈ నియోజక వర్గం నుండి పోటీచేసిన బిజెపి అభ్యార్థి ఎప్పుడు కూడా 10 వేల ఓట్లను పొందలేదు. మధ్యలో అలా వచ్చిన ప్రజారాజ్యం నుండి పోటీ చేసిన డా. చంద్రశేఖయర్ గౌడ్ మాత్రం 10 వేల మార్క్ సాధించాడు.

ఇప్పుడు పద్మశాలి వర్గానికి చెందిన ఎల్ రమణ భారాసలో చేరి, ఎమ్మెల్సీ పదవి పొందాడు. దాంతో ఈ ప్రాంతంలోని ఆ సామాజిక వర్గాన్ని ఈయన ప్రభావితం చేసినంతగా, బోగ శ్రావణి ప్రభావితం చేయాలకపోవచ్చనే, ఆమెను పార్టీ నుండి వెల్లగొట్టారనే ప్రచారం ఉంది. ఆమె మామ వెంకటేశ్వర్లు, ఆయన తండ్రి దేవరాజ్యం లు గతంలో చైర్మన్ పదవులను ఆశించినా, కౌన్సిలర్లుగానే ఉండిపోయారు. వారి చిరకాల కోరిక చైర్మన్ గా ఎన్నిక కావడం, వారి ఇంటి ఆడపడుచు బగ శ్రావణి ద్వారా నెరవేరినది. కానీ స్థానిక ఎమ్మెల్యే తో ఉన్న పొరపొచ్చల కారణంగా, అదీ అర్థాంతరంగానే ముగిసింది. బగ శ్రావణి చెరికతో మూతాలు గా చీలిపోయిన స్థానిక బిజెపి అంతా ఒకే తాటిపైకి రాగలదా, ఈమె ఆప్రయత్నంలో ఎంత వరకు విజయం సాధిస్తారో అనేది కొద్ది కాలంలో తెలిపోతుంది.

# మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ నిరోధక చర్యలు

**మొదటి పేజీ తరువాయి..**

వీసీకి గవర్నర్ లేఖ రాశారు. ప్రీతి ఆరోగ్యం పై తప్పుడు సమాచారం ఇచ్చి నిందితుడ్ని కాపాడేందుకు ప్రయత్నించారని యూనివర్సిటీ అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. మెడికల్ కాలేజీలలో యాంటి రాగింగ్ చర్యలు గట్టిగా తీసుకోవాలని గవర్నర్ తమిళి సై సూచించారు. మహిళా మెడికోలకు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇలాంటి సంఘటనలలో ఎలాంటి ఉదాసీనత లేకుండా, తక్షణం స్పందించి కాలేజీలలో బాధ్యులపై కఠిన తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రతి మెడికల్ కాలేజీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే.. పీజీ మెడికోల డ్యూటీ సమయాలు, వారికి సంబందించి సరైన విశ్రాంతి లాంటి అంశాలపై శ్రద్ధ పెట్టాలని చెప్పారు. మహిళా మెడికోల కోసం కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని గవర్నర్ తమిళిసై ఆదేశించారు.

# నేడు తిమ్మాపూర్ బ్రహ్మోత్సవాలకు కెసిఆర్

**మొదటిపేజీ తరువాయి..**

వివరించారు. అనంతరం అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిమ్మాపూర్‌లోని తిరుమల వేంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో



కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారని తెలిపారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తుంది. తిమ్మాపూర్ గ్రామం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవరోజు మంగళవారం శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారు శ్రీరాముని అవతారంలో హనుమంత వాహనంపై మాడ వీధులలో ఊరేగారు. స్వామివారి విగ్రహాలను ఉంచిన ట్రాక్టర్‌ను స్పీకర్ పోచారం స్వయాన నడిపారు.

# కవితకు నోటీసులపై ఎందుకు స్పందించలేదు..?

**మొదటి పేజీ తరువాయి..**

బండి సంజయ్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లోనూ బీజేప పోటీ చేస్తుందన్నారు. ఈ మేరకు 119 నియోజకవర్గాల్లో బహిరంగసభలు పెట్టాలని నిర్ణయించుకున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయి వరకు పనిచేస్తున్నామని అన్నారు. ప్రజాగోస, బీజేపీ భరోసా, స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ అంటూ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఏ సమస్య ఉన్నా స్పందించేది బీజేపీ పార్టీనే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో అధునాతన సంరక్షణ కేంద్రం

**మొదటి పేజీ తరువాయి..**

బతికేందుకు ఈ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని వయోవృద్ధులకు ఉపయోగ కరంగా ఉండేలా తీర్చిదిద్దిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతిని



మంత్రి కేటీఆర్ అభినందించారు. సంరక్షణ కేంద్రంలోని వృద్ధులను కేటీఆర్ ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. పెన్షన్ వస్తుందా అంటూ అడిగారు. వృద్ధులతో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్, క్యారమ్స్ ఆడారు. రూ. 40 లక్షల వ్యయంతో 25 బెడ్ల సామర్థ్యంతో ఈ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, డీఐజీ రమేష్ నాయుడు, ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య, జిల్లా విద్యాధికారి ఎ రమేష్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆప్ మంత్రుల రాజీనామాలు

**మొదటి పేజీ తరువాయి..**

కేజ్రీవాల్ ఆమోదించారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా.. మనీలాండరింగ్ కేసులో సత్యేంద్ర జైన్ గత 9 నెలలుగా జైలులోనే ఉన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు కేజీవ్రాల్ కేబినెట్లో ఎందుకున్నారంటూ బీజేపీ విమర్శల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు రాజీనామా చేయడం విశేషం. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలోనే ఢిల్లీ కేబినెట్ పునర్వ్యవస్థీకరించే అవకాశముంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సీబీఐ సిసోడియాను ఆదివారం అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అరెస్టు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు లో పిటిషన్ దాఖలు చేయగా.. విచారణకు స్వీకరించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాలని సిసోడియాకు సూచిస్తూ.. పిటిషన్‌ను తిరస్కరించింది. మరో వైపు సిసోడియాతో పాటు సత్యేందర్ జైన్ సైతం రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆయన మనీలాండింగ్ కేసులో జైలులో ఉన్నారు. ఇద్దరు మంత్రుల రాజీనామాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఆమోదించారు.

# దర్జీ (కవిత)



ప్రతి నిత్యం శ్రమిస్తూ రంగు రంగుల దారాలను
బతుకు బండి లాగుతాడు దర్జీ..!
పస్తులతో కుటుంబం కుటుంబాన్ని చూడలేక
రాత్రి పగలనక కొత్త బట్టలతో
యోధుడిలా కుస్తీ పడుతుంటాడు దర్జీ..!
పండుగలకు అందరికీ రంగు రంగుల బట్టలు
పసందైన డిజైన్లతో కుట్టిస్తు చిరిగిన బనీను
వేసుకొని చెదరని దరహాసంతో బ్రతుకుబండి ముందుకు
సాగిస్తాడు దర్జీ..!
గుండెల్లో గంపడంత బాధను దాచుకొని
చిరునవ్వు చిందిస్తూ కస్టమర్ కొలతలు తీసుకొని బట్టను కుట్టి
గుండీల గుండెల్లో సూదిదారం దింపుతూ
అందముగా తయారు చేస్తూ బ్రతుకుబండి ముందుకు సాగిస్తాడు దర్జీ..!
రెడీమేడ్ బట్టలు కొనకండి ద
ర్జీల వద్ద బట్టలు కుట్టించుకొని
వారి జీవితాల్లో వెలుగులు విరజిమ్మచేయండి.

రచన:
శ్రీమతి మంజుల పత్తిపాటి కవయిత్రి, డైరెక్టర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆలేర్ అధ్యక్షురాలు,బ్రాహ్మణ సేవా వాహిని,యాదాద్రి భువనగిరి జిల్లా, 9347042218

## సంపన్నులకు పన్ను రాయితీలను రద్దు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** సంపన్నులకు పన్ను రాయితీలను రద్దు చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని




ఆర్టీసీ రోడ్డు వద్దగల అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు లక్షల కోట్ల రాయితీలిస్తూ ఆహార పదార్థాలు, మెడిసిన్స్ జీఎస్టీ విధించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో అతి సంపన్నులు పెరిగిపోతున్నారని, వారికి కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున పన్ను మినహాయింపులిస్తున్నదని, ఆ పన్ను మినహాయింపులను రద్దు చేయాలని, సంపదపన్ను విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి. ఉపేందర్, ఎస్. విజేందర్, ఆర్. మీట్యానాయక్, కె.లింగం, డి. సందీప్, ఎ. సురేష్, బి. బాబు. జి. మల్లేష్ రాజ్, డి. నాగరాజు, సిఎచ్. ఉపేందర్, గాడి శివ, ఎండి. మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్, జెడ్పీ వైస్ చైర్మన్

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా



గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ వొద్దినేని హరిచరణ్ రావు. ఈ కార్యక్రమంలో రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు సాయ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఎంపీటీసీ అర్జున్, జిల్లా గౌడ సంఘం కార్యవర్గం సభ్యులు రాజు గౌడ్, నేరెల్ల మల్లేశం గౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## బౌద్ధనగర్‌లో ఠాణా ఏర్పాటుకు అధికారుల సన్నాహాలు

### కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన అడిషనల్ డీసీపీ

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** బౌద్ధనగర్ డివిజన్ లో కొత్తగా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈమేరకు మంగళవారం ఈస్ట్ జోన్ డీసీపీ సునీల్ దత్, ఏసీపీ శ్రీనివాస్ తో కలసి బౌద్ధనగర్ ను సందర్శించి, అక్కడి



కమ్యూనిటీ హాల్ ను పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ లోని మొదటి, రెండో అంతస్తులో ఠాణా ఏర్పాటు చేయడానికి అవకాశాలను సమీక్షించారు. త్వరలోనే బౌద్ధనగర్ లో కొత్త పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తామని డీసీపీ మీడియాకు తెలిపారు. ప్రస్తుతం కమ్యూనిటీ హాల్ లో తాత్కలికంగా ఠాణా ను ప్రారంభిస్తామని, ఆ తర్వాత స్వంత భవనం నిర్మాణాం కాగానే అందులోకి షిఫ్ట్ అవుతామన్నారు. స్థానిక కార్పొరేటర్ కంది శైలజ ను కలసిన పోలీస్ అధికారులు ఠాణా ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.ఐ. లు తుల్జారాం, నరేశ్, శ్రీనివాస్, నాయకులు కంది నారాయణ, శ్రీకాంత్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద శక్తుల అరాచకాలకు ఐక్యంగా అడ్డుకట్ట వేయాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** బీజేపీ పాలిత రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలో కూడా మతోన్మాద శక్తుల అరాచకాలు పెట్రేగిపోతున్నాయని ఈ దారుణాలకు రాష్ట్ర ప్రభుత్వం పౌర సమాజం అడ్డుకట్ట వేయాలని కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ విజయ ఏసీ ఫంక్షన్ హాల్ రెండు రోజులుగా జరుగుతున్న కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ రాష్ట్ర నాయకులు అతిమెల మాణిక్యం పల్లెర్ల లలితలు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ....ఇటీవల రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ప్లాన్ ప్రకారం దళితులు బలహీన వర్గాలపై భౌతిక దాడులు మూక దాడులు చేస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఈ దాడులపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తుందన్నారు. పౌర సమాజం, ప్రభుత్వం ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఒక భిన్న అభిప్రాయం వ్యక్తం చేస్తే పోలీసు స్టేషన్ల లోకి చొరబడి వికారాబాద్ జిల్లా యాలాల మండల పోలీసు స్టేషన్ పోలీసుల సమక్షంలో మూక దాడులకు పాల్పడ్డారని చెప్పారు. హన్మకొండలో బైరీ నరేష్ పై పోలీసు వెహికిల్ లోకి జొరబడి పోలీసుల సమక్షంలోనే హత్యాయత్నంకు పాల్పడ్డారని పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి మతోన్మాదగా శక్తులను అడ్డుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పలన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.... పూలే అంబేద్కర్ జయంతులను పురస్కరించుకొని మార్చి ఏప్రిల్ మాసాలను మహనీయులుగా మాసాలుగా పాటించాలని, రాష్ట్రవ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ కోసం రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి బైక్ యాత్రలు పూలే అంబేద్కర్ జాతరలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. లక్షలాది కరపత్రాలు వేసి దళితులను చైతన్యపరచాలన్నారు. గ్రామ గ్రామాన పూలే అంబేద్కర్ జయంతుల సందర్భంగా సాంస్కృతిక ఉత్సవాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు, శ్రమదానాలు పండ్ల పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాలలో రాష్ట్ర ఉపాధ్యక్షులు




నందిపాటి మనోహర్ బోడా సామెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బోట్ల శేఖర్ తిప్పారం సురేష్ కుమార్ దుర్గం దినకర్ కోట గోపి మందసంపత్ దుడ్డేల రామ్మూర్తి కెవిపిఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు తుటి దేవదానం, వివిధ జిల్లాల కార్యదర్శిలు ప్రకాష్, శరత్, గుర్రం దేవేందర్, అన్నంపట్ల కృష్ణ, కొండేటి శ్రీను, సోమవారం రవి, డి. బాలకృష్ణన్, కల్లేపల్లి అశోక్, జితేందర్ పవర్, బి. లలిత, కొండ గంగాధర్, ఎన్. బాల పేరు రాష్ట్ర కమిటీ సభ్యులు జి. లక్ష్మీదేవి, కనకం కావ్యశ్రీ, కోడి రెక్క రాధిక కెవిపిఎస్ జిల్లా నాయకులు మబ్బు ఉప్పలయ్య గడ్డం యాదగిరి, జిల్లా పెల్లి పవిత్ర, కాకర్ల రమేష్, బండ శ్రీను, నరసింహ, లక్ష్మి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌ను నవీకరణ 2015లో చేసుకున్నవారు (అప్ డేట్) చేసుకోవాలి

● కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఆధార్ ను నవీకరణ (అప్ డేట్) చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిసిపి సీతారాం లతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ%ాా%. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలు, పౌర సేవలను పొందాలనుకునేవారు ఆధార్ అప్ డేట్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. వివిధ ఉద్యోగాల దరఖాస్తులు బ్యాంకు ఖాతాలు, ధ్రువపత్రాలు పొందేందుకు, స్థలాల రిజిస్ట్రేషన్, సిమ్ కార్డు తీసుకునేందుకు, రేషన్ కార్డు పొందడం వంటి పలు సేవలు సులభంగా పొందాలంటే ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఆధార్ ఆధారంగా కొనసాగుతున్న సేవలను భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్డు వివరాలు పునరుదించుకోవాలని కలెక్టర్ అన్నారు. 18 సంవత్సరాల లోపు ఆధార్ నమోదు, నవీకరణలు వంద శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలకు ఆధార్ పొందేలా ఆస్పత్రుల్లోనే చర్యలు చేపడుతున్నట్లు, అన్ని ఆసుపత్రుల్లో ఈ ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆధార్ ప్రక్రియ చేపట్టి వంద శాతం పూర్తికి కార్యాచరణ చేయాలన్నారు. 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ అప్ డేట్ చేయడం పూర్తి ఉచితంగా రెండు సార్లు అవకాశం ఉందని, విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుని పూర్తి



చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధార్ అప్ డేట్ కు సంబంధించిన సమాచారం, వివరాలు కోరకు టోల్ ఫ్రీ నెంబర్ 1947, help@uidai.net.in వెబ్ సైట్ ను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఐసి రాం ప్రసాద్, ఈడిఎం దుర్గారావు, జిల్లా అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలాపూర్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం


**కొడిమ్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిరుమలాపూర్ ఉన్నత పాఠశాలలో సివి రామన్ కనిపెట్టిన సైన్స్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు ఐలయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ప్రయోగాలు, బోధనోపకరనాలు తయారు చేసి అవగాహన కల్పించారు. వివిధ రకాలుగా చేసిన సైన్స్ ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. తర్వాత విద్యార్థులకు సైన్సు పై క్విజ్ పోటీ నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు 6 గ్రూపులుగా విభజించి క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఐలయ్య మాట్లాడుతూ.... ఫిబ్రవరి 28 న సీవి రామన్ సైన్స్ ను కనిపెట్టిన గొప్ప వ్యక్తి అని, ఆయన అడుగు జాడల్లో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలా పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిని ఐలయ్య, సంద్రాల్లపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి, తిరుమలాపూర్ ప్రాథమిక



పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఉపాద్యాయులు కవిత, ప్రశాంత్, కిషోర్, సుజన, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## 20వ వార్డులో ప్రజా గోస బిజెపి భరోసా, కార్నర్ మీటింగ్

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రజాగోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ 20 వార్డులోని 159, 160 బూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రజలు అనూహ్యంగా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ కెసిఆర్ చేస్తున్న కార్యక్రమాల పథకాల వైఫల్యాలపై ఎద్దేవా చేస్తూ వచ్చిన అతిథులు మాట్లాడడం జరిగింది. కార్యక్రమంలో మునిసిపల్ బిజెపి ఫ్లోర్ లీడర్ 20వ వార్డు కౌన్సిలర్ అనుమల్ల కృష్ణ హరి మాట్లాడుతూ....కెసిఆర్ పాలనలో రాష్ట్రం బంగారు బాతు గుడ్డు కథల మారిందన్నారు. బంగారు తెలంగాణ ఆశ చూపి బంగారు కుటుంబాన్ని నిర్మించుకున్నారు అన్నారు. ఒకసారి రాష్ట్రంలో బిజెపికి అవకాశం ఇచ్చి చూడాలని వచ్చిన ప్రజానీకాన్ని సవినయంగా కోరారు. కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా మరియు అసెంబ్లీ ఇన్చార్జ్ చంద్రశేఖర్, జగిత్యాల జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రవీణ్ మరియు పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్, శక్తి కేంద్రం ఇంచార్జ్ అనుమల్ల శ్యామ్, బూత్ ఇన్చార్జ్ కట్ట మారుతి, గీతా



విద్యాలయ పూర్వ ప్రధానాచార్యులు సబ్బని సుదర్శన్, రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు దాసరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## స్వామి వివేకనంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జనగామ స్వామి వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ ఉడుగుల రమేష్ మాట్లాడుతూ....



విద్యార్థులు సృజనాత్మక పెంచుకోవాలని, రాబోయే కాలంలో ఉన్నతమైన చదువులతో సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. అదేవిధంగా రాబోయే కాలానికి మంచి సమాచారాన్ని అందజేసే విద్యార్థులుగా తయారవ్వాలని అన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉన్నది దేశానికి సమాజానికి తల్లిదండ్రులకు విద్యార్థిని విద్యార్థులు ఉపయోగపడాలని, స్వామి వివేకనంద కళాశాలలో గత పది సంవత్సరాలుగా మంచి విద్యార్థులు తయారవుతున్నారని, విద్యార్థులు దృఢ సంకల్పం గల విద్యార్థులుగా తయారవుతున్నారని, దేశం పట్ల దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీశైలం, యాదగిరి, శ్రావణి, శ్రీలత, స్వాతి, జహంగీర్, శేఖర్ పాల్గొన్నారు.

## టి-లైఫ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్స్ లో హైదరాబాద్ కి చెందిన స్టేట్ టి-లైఫ్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలు-యువతీ యువకుల వ్యాపార అభివృద్ధి-



ఆవిష్కరణలకు "అవకాశాలు సవాళ్లు" అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత, ఎల్.ఎం. కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల స్నేహలత, జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా, జాయింట్ కలెక్టర్ బి.ఎస్ లత, డిఆర్డిఒ లక్ష్మీనారాయణ, ఏపిడి సుధీర్, టి-లైఫ్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు తాటిపర్తి దీపిక రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు పొన్నాల శిరీష, జాగృతి మహిళా నాయకురాలు జమున, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో గ్రావిటీ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు చేసిన పలు






ప్రయోగాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డా. లక్ష్మి నారాయణ, కౌన్సిలర్ లు బోడ్ల జగదీష్, అల్లే గంగ సాగర్, సుభాష్, అడేపు సత్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సైన్స్ డే ని పురస్కరించుకొని జనగామ గౌతమ్ మోడల్ స్కూల్ లో నేషనల్ సైన్స్ డే నిర్వహణ. ఎస్సై జీనత్ కుమార్ సెలబ్రేషన్ ప్రారంభించారు. పాల్గొన్న పాఠశాల సెక్రటరీ మోతే సురేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ అహ్మద్ పాషా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు, తల్లిదండ్రులు.

# రాజ్యాంగ వ్యవస్థలను రక్షించుకోవాలి!

మోడీ ద్వయం ఏది చెబితే అదే చట్టంగా..రాజ్యాంగంగా అమలవుతున్న తీరుతో ఇప్పుడు విపక్షాలు ఏకం అయ్యే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చేస్తున్న విన్యాసం చూపరులకు విసుగు తెప్పిస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం అధికార దుర్వినియోగాన్ని తప్పుపట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. ఇకపోతే ఆదానీ కుంభకోణాలపై, మోసాలపై చలనం లేని బిజెపి ప్రభుత్వం..సిసోడియా విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శించింది. నిజానికి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కేవలం కక్ష సాధింపు వ్యవహారంగా కనిపిస్తోంది. అవినీతి లేదా ముడుపులు తీసుకున్న వ్యవహారం నిజమే అయినా ఒక్క సిసోడియేనే అవినీతికి పాల్పడ్డారా అన్నది చెప్పాలి. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించు కోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించుకుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్‌దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టేందుకు ఇలా చేస్తున్నారా అన్నది కూడా అనుమానం కలుగుతోంది. ఇకపోతే ఇటీవల శివసేన విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే ఇలా జరుగుతుందని ముందే తెలిసినా..ఇంత నిస్సిగ్గుగా జరుగుతుందని అనుకోలేదు. గతంలో ఉమ్మడి ఎపిలో ఎన్టీఆర్‌పై చంద్రబాబు తిరుగుబాటు సమయంలో కూడా ఇలాగే జరిగింది. ఎన్టీఆర్ నుంచి పార్టీని, గుర్తును చంద్రబాబు లాగేసుకున్నారు. బ్యాంక్ అకౌంట్‌ను సీజ్ చేయించారు. అంతగా అవమానించిన ఎన్టీఆర్‌ను ఇప్పుడు మళ్లీ బొమ్మ పెట్టుకుని ఊరేగుతున్నారు. శివసేనను దెబ్బకొట్టిన మోడీ ఇప్పుడు ఏకంగా ఆ పార్టీని మొత్తంగా దెబ్బకొట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. శివసేనలో చీలిక తేవడమే గాకుండా..చీలిక వర్గమే అసలుసిసలు శివసేనగా ఇసి గుర్తించేలా చేశారు. ఏక్‌నాథ్ షిండే వర్గాన్ని అసలైన శివసేన పార్టీగా గుర్తిస్తూ, దానికే ఎన్నికల చిహ్నమైన విల్లు, బాణం'కేటాయిస్తూ భారత ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ప్రకటించింది. ఇది ఓ రకంగా బాలాసాహెబ్‌ను అవమానించడమే. ఇలా పార్టీ నుంచి బయటకు వచ్చిన వారికి పార్టీని ధారాదత్తం చేయడం వంటి చర్యలు



ఆషామాషీగా జరిగినవని అనుకోవడానికి లేదు. అందుకే ఇసిని కూడా రాజ్యాంగబద్దంగా ఎన్నుకునే సంస్థగా మార్చాలని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన నాయకుడు, ఉద్ధవ్ బాలాసాహెబ్ థాకరే ఆగ్రహం వెలిబుచ్చారు. కేవలం బిజెపికి మద్దతు పలక నందుకు ఉద్దవ్‌పై కక్షకట్టి..ఆయన పార్టీని చీల్చి..పార్టీని షిండేకు అప్పగించిన తీరు వెనక ఎంతటి రాజకీయం ఉందో గమనించాలి. అందుకే ఎన్నికలకు సంబంధించిన ఈ రాజ్యంగ సంస్థను తక్షణమే రద్దు చేయాలని, సరైన పక్రియ ద్వారా ప్రక్షాళన చేసి పునర్వ్యవస్థీకరణ జరపాలని డిమాండ్ కూడా చేశారు. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. ఒక రాజకీయ పార్టీకున్న మొత్తం నియంత్రణను సమూలంగా తీసేసి ఇతరులకు అప్పచెప్పడం అన్నది ఎన్నికల సంఘం నిర్ణయంగా ఉండ రాదు. భారత ప్రజాస్వామ్యం పదికాలాల పాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షికంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు.

రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వి నియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని కొందరు మేధావులు కోరు కుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థల ను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి. తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి.





## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## కొండ గర్వం

ఓ ఎత్తైన కొండ రాళ్ళతో చెట్లతో అందంగా అలరారుతోంది. దానిని ఆనుకునే ఓ నది గలగలా పారుతోంది.కొండ చుట్టు పక్కల పరిసరాలను,నదిని తదేకంగా గమనిస్తుండేది! అలా మెల్లగా దానికి గర్వం పెరిగి పోయింది.తానే ఎత్తైన దానినని,నది కూడా తనను చుట్టుకునే వెళ్ళాలని, వానాకాలంలో వచ్చే మేఘాలను తనే ఆపగలనని,తన వలనే



అనేక జంతువులు,పక్షులు మనుగడ సాగిస్తున్నాయని అనుకునేది!

ఓ రోజు కొండ నదితో ఇలా అంది "ఓ నదీనీవు భూమిమీద మాత్రమే పారుతున్నావు అప్పుడప్పుడూ ఎండి పోతావు,ఏవో కొన్ని జంతువులు నీ నీళ్ళు త్రాగుతాయి,మరి నన్ను చూడు నాకు అపారమైన రాళ్ళ సంపద ఉంది.నా మీద పక్షులు,కొన్ని కొండ జంతువులు హాయిగా నివశిస్తున్నాయి.వానాకాలంలో మేఘాలను ఆపి వానల్ని కురిపిస్తున్నాను.ఆ నీళ్ళే నీకు శరణ్యం, ఆ నీళ్ళ వలనే నీవు గలగలా పారుతున్నావు" అతి గర్వంతో పలికింది.

చూడు కొండా మనం ఈ విధంగా సృష్టింప బడ్డాము.దానికి మనం ఏంచేయలేము.నీ ధర్మాలను నీవు నిర్వర్తిస్తున్నావు,నా ధర్మాలను నేను నిర్వర్తిస్తునాను. ఎప్పుడూ మన జీవితాలు ఈ విధంగానే ఉంటాయనుకోకు, తప్పకుండా మార్పు ఉంటుంది.అది అభివృద్ధి అయినా కావచ్చు లేక ఇంకేదైనా కావచ్చు.ఎందుకంటే మనం ప్రకృతిలో మిగతా వాటికన్నా పెద్ద వాళ్ళం, నీవు మరీ పెద్ద దానివి" అని నమ్రతగా చెప్పింది నది.

నది చెప్పిన మాటలకు కొండ నవ్వుకుంది.కాలం ఒకేలాగుండదు కదా! కాలక్రమేణా కొండకు దగ్గరలో అనేక గ్రామాలు ఏర్పడ్డాయి. అక్కడి ప్రజలు ఇళ్ళు కట్టుకోవడానికి కొండరాళ్ళను తొలచి చిన్నరాళ్ళుగా మార్చి ఎత్తుక పోసాగారు! వారిని చూసి కొండ భయపడింది! ఎందుకంటే కొన్నాళ్ళకు తన ఉనికే పోతుందని! నది కూడాపరవళ్ళు తొకుతూ ప్రవహించసాగింది.ఆ నీటి రాపిడి వలన కొండరాళ్ళు కరగిపోసాగాయి.కొన్ని ఇసుకగా మారి ఇసుక మేటలుగా మారి పోయాయి! ఇదంతా చూసిన కొండ మరింత దిగులు పడి పోయి,బేలగా నది వైపు చూసింది. మరికొన్నాళ్ళకు ఆ గ్రామాలు నగరాలుగా మారాయి.వేరే ఊళ్ళకు సులభంగా దగ్గరి దారిలో వెళ్ళాలంటే కొండకు సొరంగం త్రవ్వక తప్పలేదు.ఆ విధంగా పెద్ద యంత్రాలతో కొండను తొలచి పెద్ద రహదారి వేసారు.

"నీవు చెప్పింది నిజమే నదీ,మార్పు తధ్యం నేనే గొప్ప అనుకునేదానిని కానీ రాళ్ళు అరగి పొయ్యాయి.నన్ను తొలచి రహదారి వేసారు" అని దిగులుగా అన్నది.

"ఎందుకు బాధ పడతావు వారు చేసిన పనివలన నీవు పూర్తిగా అంతరించి పోవు.నీ వలన ప్రజలకు మేలు జరిగింది.నీ రాళ్ళతో ఇళ్ళు కట్టుకుంటున్నారు.

నీనుండి ఏర్పడిన ఇసుకను వాడు కుంటున్నారు.మన వలన నలుగురు బాగు పడితే అంతకన్నా భాగ్యం ఏముంటుంది? నా నీటిని కాలవల ద్వారా మళ్ళించి పొలాలు పండించు కుంటున్నారు.నావలన రైతులు హాయిగా బ్రతుకుతున్నారు.ఇంతకన్నా నాకేం కావాలి?" అని మంచిగా చెప్పింది నది.

నది మాటలు కొండలో మార్పు తెచ్చాయి.తానుకూడా తనకు తెలియకుండానే ప్రజలకు మేలు చేస్తున్నందుకు సంతోష పడింది. ఆ తరువాత ఆనది మీద కొండను తాకుతూ ఓ నీటి ప్రాజెక్టు నిర్మించారు.ఆ ప్రాజెక్టు కట్టడానికి ఆ కొండరాళ్ళనే ఉపయోగించారు.అక్కడే పెద్ద జలాశయం ఏర్పాటు చేసి త్రాగు నీటి అవసరాలకు, పొలాలకు మళ్ళించారు. కాలువల ద్వారా. తను మరింత ఉపయోగ పడుతున్నందుకు నది ఎంతో సంతోషించింది.కొండకూడా నదితో పాటు ఆనంద డోలికల్లో మునిగి పోయింది!

– కంచనపల్లి వేంకట కృష్ణారావు
హైదరాబాద్, 9348611445

### ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కుల పట్ల

# అవగాహన అవసరం

**మార్చి 1....ప్రపంచ పౌర రక్షణ దినోత్సవం**

ప్రతి సంవత్సరం మార్చి మొదటి తేదీన, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు "ప్రపంచ పౌర రక్షణ" దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1990లో, ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసీడీవో) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. పౌర హక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయ పడుతుంది. 59 దేశాలు ఐసిడిఒ లో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌర రక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగు పరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శ నీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ, 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్య రాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని




ఆమోదించి, ప్రపంచ మంతటా పరిరక్షించు కోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది. ఈ సందర్భంగా హక్కుల విషయంలో ప్రధాన ఆర్టికల్స్ ఏమి సూచిస్తున్నాయో విషయం తెలుసు కుందాం.

ఆర్టికల్ 1: మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం లభిస్తాయి. గౌరవం, హక్కుల విషయంలో అందరూ సమానులే. మనుషులందరికీ సొంత ఆలోచన, అంతః చేతన ఉంటాయి. ఒకరితో మరొకరు సోదరభావంతో మెలగాలి. ఆర్టికల్ 2: ఈ పత్రంలోని అన్ని హక్కులూ, స్వేచ్ఛలూ ప్రతి ఒక్కరికీ ఉంటాయి. జాతి, రంగు, లింగం, భాష, మతం లాంటి అంశాల ప్రాతిపదికగాగాని, రాజకీయ నేపథ్యం వల్లగాని, భిన్నాభిప్రాయం వల్లగాని, జాతీయ లేదా సామాజిక మూలాలవల్లగాని, సంపదలో వ్యత్యాసాల వల్లగాని, పుట్టుక లేదా ఇతర ప్రాతిపదికల వల్లగాని వివక్ష చూపడానికి వీల్లేదు.

ఆర్టికల్ 2 : వ్యక్తులను వారి దేశం లేదా భూభాగం రాజకీయ/అంతర్జాతీయ హోదా ఏమిటనేదాని ప్రాతిపదికగా ఎలాంటి వివక్షా చూపరాదు.

ఆర్టికల్ 3: జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, స్వీయ భద్రతా హక్కు ప్రతి మనిషికీ ఉంటాయి.

ఆర్టికల్ 7: చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి వివక్షా లేకుండా చట్టపరమైన రక్షణ పొందే హక్కు అందరికీ ఉంది. ఈ డిక్లరేషన్‌కు విరుద్ధంగా, ఎలాంటి వివక్షకు గురికాకుండా అందరికీ సమానమైన రక్షణ ఉంటుంది.

ఆర్టికల్ 8: రాజ్యాంగం, లేదా చట్టం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే చర్యల విషయంలో సంబంధిత జాతీయ ట్రైబ్యునల్ నుంచి పరిష్కారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 9: ఎవ్వరినీ ఏకపక్షంగా అరెస్టు చేయడానికిగాని, నిర్బంధించడానికిగాని, ప్రవాసానికి పంపించడానికిగాని వీల్లేదు.

ఆర్టికల్ 18: స్వేచ్ఛాయుత అంతఃచేతనత్వానికి, స్వేచ్ఛగా ఆలోచించడానికి, మతాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. మతాన్ని లేదా విశ్వాసాన్ని మార్చుకొనే హక్కు ఇందులో భాగం. ఒంటరిగాగాని, ఇతరులతో కలిసిగాని ప్రైవేటుగాగాని, బహిరంగంగాగాని తన మతవిశ్వాసాలను పాటించే, బోధించే స్వేచ్ఛ, పూజించే స్వేచ్ఛ అందరికీ ఉన్నాయి.

ఆర్టికల్ 19: ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు ఉంది. ఇతరుల జోక్యం లేకుండా సొంత అభిప్రాయాలు కలిగి ఉండే హక్కు, సరిహద్దులతో సంబంధం లేకుండా ఏ మార్గం నుంచైనా సమాచారం, ఆలోచనలు కోరే, స్వీకరించే హక్కు ఇందులో భాగం.

ఆర్టికల్ 20: (1) స్వేచ్ఛగా శాంతియుతంగా సమావేశమయ్యేందుకు, సంఘంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఏదైనా సంఘంలో భాగస్వామి కావాలని ఎవరినీ బలవంతపెట్టడానికి వీల్లేదు.

ఆర్టికల్ 25: (1) ప్రతి వ్యక్తికీ ఆహారం, దుస్తులు, నివాసం, వైద్యసేవలు, ఇతర సామాజిక సేవలు సహా.. తను, తన కుటుంబ ఆరోగ్య, సంక్షేమాలకు తగిన జీవన ప్రమాణం పొందే హక్కు ఉంది. నిరుద్యోగం, అనారోగ్యం, వైకల్యం, వైధవ్యం, వృద్ధాప్యం లేదా తన నియంత్రణలో లేని ఇతర కారణాల వల్ల జీవనోపాధి లేకపోవటం నుంచి భద్రత పొందే హక్కు ఉంది. (2) మాతృత్వం సమయంలో మహిళలకు, బాల్యదశలో చిన్నారులకు ప్రత్యేక సేవ, సహాయాలు పొందే హక్కు ఉంది. పెళ్లి ద్వారా పుట్టినా, పెళ్లి కాకుండా పుట్టినా చిన్నారులు అందరికీ సమానమైన రక్షణ లభించాలి.

ఆర్టికల్ 26:(1) ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు ఉంది. కనీసం ప్రాథమిక, మౌలిక స్థాయిల్లో అయినా అందరికీ విద్య ఉచితంగా అందాలి. ప్రాథమికవిద్య తప్పనిసరిగా ఉండాలి. సాంకేతిక విద్య, వృత్తినైపుణ్య విద్య అందుబాటులో ఉండాలి. ఉన్నతవిద్య ప్రతిభ ప్రాతిపదికన అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలి. (2) మానవ వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించేలా, మానవ హక్కులను, మౌలిక స్వాతంత్ర్యాలను గౌరవించేదిగా విద్య ఉండాలి. (3) తమ పిల్లలకు ఏ తరహా విద్య అందించాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు ఉంది.

ఆర్టికల్ 27: (1) ప్రతి ఒక్కరికీ సమాజ సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాలుపంచుకోవడానికి, కళలను ఆస్వాదించడానికి, శాస్త్రీయ పురోగతిలో, వాటి ప్రయోజనాల్లో భాగం పంచుకోవడానికి హక్కు ఉంది.

(2) ప్రతి వ్యక్తికీ తను సృజించిన ఎలాంటి శాస్త్రీయ, సాహిత్య, కళా ఉత్పత్తుల నుంచి లభించే నైతిక, భౌతిక ప్రయోజనాలను పరిరక్షించుకునే హక్కు ఉంది. ఆర్టికల్ 28: ఈ ప్రకటనలో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా సాకారమయ్యే సామాజిక, అంతర్జాతీయ పరిస్థితులు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.

ఆర్టికల్ 29: తన వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించటం సాధ్యమయ్యే సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యతలు కూడా ఉన్నాయి. (1) ప్రతి ఒక్కరూ తన హక్కులు, స్వాతంత్ర్యాలను వినియోగించుకొనే క్రమంలో– ప్రజాస్వామ్య సమాజంలో ఇతరుల హక్కులు, స్వాతంత్ర్యాలకు తగిన గుర్తింపు, గౌరవం, నైతికత, శాంతిభద్రతలు, సాధారణ సంక్షేమం కోసం చట్టం నిర్దేశించిన పరిమితులకు మాత్రమే లోబడి ఉండాలి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

(2) ఈ హక్కులు, స్వాతంత్ర్యాలను ఏ విధంగానూ ఐక్యరాజ్యసమితి లక్ష్యాలు, సూత్రాలకు వ్యతిరేకంగా ఉపయోగించరాదు. ఆర్టికల్ 30: ఈ ప్రకటనలోని ఏ అంశమైనా ఇందులో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాల్లో దేనినైనా ధ్వంసం చేసేందుకు, లేదా ఏమైనా చేసేందుకు ఏ రాజ్యానికీ, సంఘానికీ, వ్యక్తికీ వీలు కల్పిస్తున్నట్లు భావించరాదు.

# ఉద్యోగుల పెన్షన్ దేశ గౌరవం

అభివృద్ధి చెందిన వైద్యం, ఆధునిక చికిత్స సౌకర్యాలతో ప్రపంచ వ్యాప్తంగా మనుషుల ఆయు ష్షు పెరిగింది. ప్రపంచంలో 2020కి 60 ఏళ్ళవారి సంఖ్య 100 కోట్లతో 5 ఏళ్లలోపు పిల్లల సంఖ్యను దాటింది. 60 ఏళ్ళవారి




సంఖ్య 2030 కి 140 కోట్లకు, 2050కి 210 కోట్లకు చేరుతుంది. 2050కి 80 ఏళ్ళు దాటిన జనాభా 42 కోట్ల 60 లక్షలకు చేరుతుంది. 2050కి 80% వృద్ధులు పేద, మధ్య ఆదాయాల దేశాలలో ఉంటారు. మన దేశంలో 1950కి వయోవృద్ధుల సంఖ్య జనాభాలో 5%. 2016లో ఈ సంఖ్య 10%. 2050కి ఇది 20.3 శాతానికి చెరబోతోందని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. అనగా 5 మందిలో ఒకరు వయో వృద్ధులే. ధనిక దేశాల వృద్ధుల సమస్యల పరిష్కారానికి ఏర్పాట్లు ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న ఇండియా లాంటి దేశాలలో ఇప్పటికే తీవ్రంగా ఉన్న వృద్ధుల సమస్యలు, 2050 కి భరించలేని స్థితికి చేరతాయి.

నేటి ప్రభుత్వాలు ప్రజల, ప్రత్యేకించి వృద్ధుల సంక్షేమ విధానాలను ఎన్నికల లబ్ధికి పరిమితం చేశాయి. ఐక్యరాజ్యసమితి 2021–, 2030ని ఆరోగ్య వయోవృద్ధుల దశాబ్దంగా ప్రకటించింది. వృద్ధుల ఆర్థిక, ఆరోగ్య అసమానతలను తగ్గించమని, జీవనస్థాయిని పెంచమని ప్రపంచ ఆరో గ్య సంస్థను కోరింది. 31.03.2021కి మన దేశంలో కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఖ్య 68,62,465. అందులో టెలికమ్యూనికేషన్ పెన్షనర్లు 4,67,751 మంది. ధరం స్వరూప్ నకారా రక్షణ శాఖలో ఆర్థిక సలహాదారు. 1972లో పదవీ విరమణ చెందిన ఆయనకు పెన్షన్ పెరుగుదల ప్రయోజనం ఇవ్వలేదు. ఆయన సుప్రీంకోర్టులో కేసు వేశారు. నేటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ్ చంద్రచూడ్ తండ్రి నాటి ప్రధాన న్యాయమూర్తి యశ్వంతరావు చంద్రచూడ్, పెన్షన్, బహుమతి, పారితోషికం, దయతో ఇచ్చే అదనపు ఫలితం కాదు. సుదీర్ఘకాలం దేశానికి సేవలందించిన ప్రభుత్వోద్యోగి పదవీ విరమణ కాల హక్కు.

విశ్రాంత ఉద్యోగులు శాంతియుత, గౌరవప్రద జీవితం గడిపేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకొని తీరాలి అని తీర్పిచ్చారు. ఈ చారిత్రక తీర్పు 1982 డిసెంబర్ 17న వెలువడింది. ఈ రోజును జాతీయ పెన్షన్ దినంగా పాటిస్తున్నారు. వృద్ధాప్యం శారీరక, ఆర్థిక, సామాజిక, మానసిక పరిస్థితులలో పలు మార్పులు తెస్తుంది. వృద్ధులను వారి పిల్లలే భారంగా భావిస్తారు. మనుషులు, మానవ వనరులు దేశ సంపద. వృద్ధుల అనుభవాలను, సామర్థ్యాలను సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వాలు పథకాలు రచించాలి. వారిని ఆర్థిక స్వతంత్రులను చేయాలి. వృద్ధులు బతుకు దెరువులో భాగంగానే యౌవనాన్ని, శక్తిసామర్థ్యాలను, కాలాన్ని సమాజం కోసం, దేశ నిర్మాణం, అభివృద్ధి కోసం ఖర్చుచేస్తారు. వారిని నేటి సామాజిక వ్యర్థపదార్థాలుగా చూడరాదు. ఆ బాధ్యత ప్రభుత్వాలదే. వారి నివాసస్థలాల వద్దే ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేకించి మానసిక ఆరోగ్య నిర్వహణ సౌకర్యాలు, చికిత్స, ఆర్థిక ఆసరా అందించడం ప్రభుత్వాల ప్రధాన బాధ్యత.

బ్రిటిష్ వలసవాద ప్రభుత్వం 1857లో తన ఉద్యోగులకు పెన్షన్ ప్రవేశపెట్టింది. భారత పెన్షన్ చట్టం 1871 ద్వారా ఉద్యోగులు అందరికీ పెన్షన్ ఇచ్చింది. 1881లో పెన్షన్‌ను స్థిరీకరించింది. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాల ద్వారా పెన్షన్‌ను మెరుగుపరిచింది. ద్రవ్యోల్బణ పరిహారంగా అప్పుడప్పుడు పెన్షన్‌ను పెంచేది. 1957లో నెహ్రూ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పెన్షన్‌ను తప్పనిసరి చేసింది. తర్వాత అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని పాటించాయి. 1981లో కుటుంబ పెన్షన్ సాధించబడింది. ముందు నిర్ధారిత స్థిర పెన్షన్ పథకం అమలులో ఉండేది. దీని ప్రకారం ఉద్యోగి పొందిన చివరి జీతం ఆధారంగా అందులో సగం సొమ్మును ప్రభుత్వమే పెన్షన్‌గా చెల్లించేది. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం 01 జనవరి 2004 నుండి ఈ పథకం స్థానంలో భాగస్వామ్య పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.

దీని ప్రకారం ఉద్యోగి తన మూలవేతనం, అధిక ధరల భత్యంపై 10% చెల్లిస్తే అంతే మొత్తాన్ని ప్రభుత్వం జమచేస్తుంది. (ఇలా జమ అయి సొమ్మును కంపెనీలలో మదుపు చేస్తుంది.) ఈ మొత్తంలో 60% పదవీ విరమణ చెయ్యగానే, 35 శాతం సొమ్మును పెన్షన్‌గా చెల్లిస్తారు. ఈ పథకంలో ఉద్యోగి పెన్షన్‌ను కొనుక్కున్నట్లు లెక్క. ఇదిమార్కెట్ ఒడిదుడుకులపై, ప్రైవేటు మదుపుదార్లపై, సట్టా వ్యాపారంపై ఆధారపడుతుంది. పెన్షన్ తగ్గవచ్చు. లేదా సున్నా కావచ్చు. ఈ పథకంలో ఉద్యోగుల భవిష్య నిధి కూడా రద్దు చేయబడింది.ఇటీవల కొన్ని ప్రతిపక్షాల రాష్ట్ర ప్రభుత్వాలు పాత పెన్షన్ పథకానికి మారాయి. ఒక పెన్షన్ పథకంలో జమైన ఉద్యోగుల పెన్షన్ నిధి సొమ్మును మరొక పథకానికి బదిలీ చేయడానికి మోడీ సర్కార్ నిరాకరించింది.ఈ సర్కారు దేశంకోసం ప్రాణాలను ఒడ్డే సైనికులకు మోడీ వాగ్దానించిన ఒక పదవి, ఒక పెన్షన్ పథకంలో న్యాయం చేయలేదు. అగ్నిపథ్ పథకంతో తాత్కాలిక సైన్యాన్ని సృష్టించి సైన్యానికి పెన్షన్‌నే ఎత్తేసింది. మోడీ ప్రభుత్వం 7 ఏళ్ల నుండి బిఎస్ఎన్ఎల్‌లో పెన్షన్ ను సవరించలేదు.

# ఉల్లిరైతు కంటనీరు!

మహారాష్ట్రలో 58ఏళ్ల ఒక ఉల్లి రైతుకు ఎదురైన కష్టాన్ని తలచుకుంటేనే గుండె బేజారెక్కుతుంది. దేశంలో రైతులు ఎంతటి ప్రమాదకర పరిస్థితుల్లో బతుకు తున్నారో, విష గుళిక మాదిరిగా ఆత్మహత్య అనునిత్యం వారి జేబులోనే ఎందుకు తిష్ఠ వేసుకొని ఉంటుందో ఈ ఉదంతం తెలియజేస్తుంది. రాజేంద్ర తుకారాం చవాన్ అనే ఈ రైతు సీతాకాల పంట సీజన్లో తాను పండించిన 512కిలోల ఉల్లిని 70కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి షోలాపూర్ మార్కెట్‌కు తీసుకువెళ్లగా అక్కడ కిలోకి రూపాయి మాత్రమే లభించింది. రవాణా తదితర చార్జీలు మినహాయించుకొని 2రూపాయలకు భవిష్యత్ తేదీ లో చెల్లించేలా ఒక చెక్కును చేతిలో పెట్టి పంపించారు. అంటే 15 రోజుల తర్వాత నగదు అయ్యే చెక్కును అంతేసి పెద్ద మొత్తానికి రాసి ఇచ్చారన్నమాట! గత ఏడాది తాను పండించిన వుల్లి కేజీ 20రూపాయలకు అమ్ముడయిందని చెప్పుకొని ఆయన గొల్లుమన్నారు. రైతులు ఎన్ని ఆందోళనలు చేసినా వారి పంటకు మదుపు మేర కయినా ధర గిట్టుబాటు కావడంలేదని ఈ ఉదంతం మరోసారి చాటింది. ప్రధాని మోడీ తీసుకొచ్చిన మూడు కార్పొరేట్ వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా 2020–2021లో ఢిల్లీ సరిహ ద్దుల్లో వేలాది మంది రైతులు నిర్వహించిన చరిత్రాత్మక ఉద్యమం ఆచట్టాలను రద్దు చేయించడంలో విజయ వంతమైంది. అందులో 700మందికి పైగా రైతువీరులు మరణించారు. ఆ ఉద్యమ విజయభేరి ప్రపంచం నలుమూలలా మార్మోగింది. అటువంటి అనేక సంఘటిత పోరాటాలకు మార్గదర్శి అయింది. అయినా దేశంలో రైతుల శ్రమకు తగిన ప్రతి ఫలం ఇప్పటికీ దక్కకపోగా పండించిన పంట కనీసంగనైనా గిట్టుబాటు



కావడంలేదు. అదంతా పక్కనబెడితే అయిదు వందల కిలోల ఉల్లి కిలో రూపాయికి మాత్రమే అమ్ముడు పోవడమంటే రైతుల బతుకులతో మళ్ళీ మళ్ళీ ఆడుతున్న క్రూర పరిహాసమే కదా! ఈ నెల 17తేదీన పది బ్యాగ్‌ల ఉత్తమ శ్రేణి ఉల్లిని మార్కెట్‌కు తీసుకుపోగా అక్కడి వ్యాపార సంస్థ వాటిని నాసిరకం ఉల్లి అని చెప్పి కిలోకి రూపాయి వంతున మొత్తం ఖరీదును 512 రూపాయలుగా జమ కట్టారని అందులో లోడింగ్, రవాణా, కూలీల చార్జీలంటూ మినహాయించుకొని రూ 2.49 ఇవ్వ జూపి రూ.2కి చెక్కు యిచ్చారని రైతు చెప్పాడు. ఈయన తన ఉల్లిని మార్కెట్‌కు తీసుకుపోయిన సమయానికి ఖరీఫ్‌పంట ఇబ్బడి ముబ్బడిగా ముంచుకొచ్చిందని దానితో ధర పాతాళానికి పడిపోయిందని అంటున్నారు. ఎటువంటి అనూహ్య పరిస్థితులు దూసుకొచ్చినా కిలోకి 1రూపాయి చెల్లించడం లోని నిర్దయ చెప్పనలవి కానిది. తెలుగు రాష్ట్రాల్లో టమాటకు ధర పలుకని రోజుల్లో రైతులు కింటాళ్ల కొద్ది నేలపారబోసే దృశ్యాలు కంటికి కనిపిస్తాయి.

## మంచినీటి కోసం గ్రామస్థుల ఆందోళన

**ఆదిలాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ఎండాకాలానికి ముందే మంచినీటి సమస్యలు వెలుగు చూస్తున్నాయి. ఇంటింటికీ మిషన్ భగీరథతో నీళ్లు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే.. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. గుక్కెడు నీటి కోసం మహిళలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డుపై ఆందోళనకు దిగుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని నాగల్కొండ గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికితెచ్చినా వారు పట్టించుకోకపోవడంతో మహిళలు ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. 300 జనాభా ఉన్న తమ గ్రామానికి భగీరథ నీరు పూర్తి స్థాయిలో రావడంలేదని వారు వాపోయారు. అధికారులు పట్టించుకోకపోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

## ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

### ఈ-ఆటోలను ప్రోత్సహించనున్న ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ఢిల్లీ కాలుష్యం కోరల్లో నలిగిపోతోంది. నగరాన్ని గాలి కాలుష్యం నుంచి బయటపడేయటానికి అక్కడి ప్రభుత్వం చర్య




చేపడుతోంది. అందులో భాగంగా ఈ -ఆటోలను ప్రోత్సహించడానికి ప్రభుత్వ రవాణా సంస్థ, ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ జాయింట్ వెంచర్ లో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో 86 ఈ-ఆటోలను తీసుకురానున్నారు. దానికోసం ఢిల్లీ మెట్రో స్టేషన్స్ లో ఎలక్ట్రిక్-ఆటో-రిక్షా ఫుట్‌ప్రింట్ లను ప్రారంభించనున్నారు. ఈ ఆటోలను మెట్రో సంస్థ నడపనుంది. సుదూర ప్రాంతాల వెళ్లే ప్రజలు ఇతర వాహనాలపై ఆధారపడకుండా ఉండేందుకు ఈ ఆటోలను తీసుకొస్తున్నారు. దీనివల్ల ప్రయాణికులకు ఈజీ అవుతుంది. పొల్యూషన్ కూడా తగ్గుతుందని మెట్రో సంస్థ ఎండీ కుంద్రా వెల్లడించాడు. ఈ ఆటోలు బ్యాటరీ స్వాపింగ్ తో వస్తున్నాయి. దీనికోసం సిటీలో పలు చోట్ల ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

### మన ఊరు మన బడిలో

## 26వేల పాఠశాలల అభివృద్ధి

### విద్యావ్యవస్థలో మార్పులకు కృషి: కేటీఆర్

**రాజన్నసిరిసిల్ల,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కేటీఆర్ చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా.. రాష్ట్రంలోని 26వేల పాఠశాలలను అభివృద్ధి చేస్తామని ఆయన వెల్లడించారు. రాజన్న సరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో.. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2వేల మంది విద్యార్థులకు మంత్రి కేటీఆర్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఒక్కో ట్యాబ్ విలువ రూ.86వేలు ఉంటుందన్న ఆయన.. విద్యార్థులకు పోటీ పరీక్షల సమయంలో దీని ఉపయోగం ఎంతగానో ఉంటుందన్నారు. ఎల్లారెడ్డిపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలోని పాఠశాలలను రాష్ట్రంలో భిన్నంగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలోనే సిరిసిల్ల జిల్లాకు స్వచ్ఛ్ సర్వేక్షణ్ లో గ్రామీణ అవార్డు వచ్చిందని చెప్పారు. ఇక వేములవాడ నియోజకవర్గంలో కూడా 3 వేల ట్యాబ్‌లు అందజేస్తామని కేటీఆర్ తెలిపారు.

## మోడీ సోదరుడు ప్రహ్లాద్ మోడీకి తీవ్ర అస్వస్థత

**చెన్నై,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ప్రధాని నరేంద్ర మోడీ తమ్ముడు ప్రహ్లాద్ మోడీ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు ఆయన్ను చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేర్చారు. ప్రహ్లాద్ మోడీ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మోడీకి నలుగురు సోదరులు కాగా ప్రహ్లాద్ చిన్నవాడు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈయనకు కిరాణా దుకాణంతో పాటుగా టైర్ల షోరూమ్ ఉంది. ఇక గతేడాది డిసెంబర్ 27న కర్ణాటకలోని మైసూరు సమీపంలో ప్రహ్లాద్ మోడీ ప్రమాదానికి గురయ్యారు. ఆయన కుటుంబంతో కలిసి బందీపూర్ నుంచి మైసూర్ వెళుతుండగా ఆయన కారు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో అతని కుటుంబ సభ్యులు గాయపడ్డారు.

# ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన మోడీ

### మోడీ వ్యతిరేక మిషన్ బలపడుతుంది
### బిజెపికి ఇక నూకలు చెల్లినట్లే
### బిఆర్ఎస్ ప్రత్యామ్నాయ రాజకీయాలపై కడియం

**వరంగల్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా మిషన్ మొదలయ్యిందని...ఇక బిజెపి ఆటలు సాగవని టిఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ఇక ప్రత్యమ్నాయ రాజకీయ వేదిక కాబోతున్నది అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మోడీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఎంతో దూరం లేదన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మిషన్ తెలంగాణ చేపడుతారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. బిజెపి దేశానికే కాదు... తెలంగాణకు కూడా ఏమీ చేయలేదని ప్రజలు కూడా గుర్తించారని అన్నారు. అలాంటి బిజెపి బీజేపీ మిషన్ ఎలా నడుస్తుందని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదుకదా అని అన్నారు. సీఎం కేసీఆర్ దేశం గర్వించదగ్గ స్థాయిలో అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఇక్కడి అభివృద్ధి తమకూ అవసరమని దేశ ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. గత ఎనిమిదేండ్లలో కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం దళారీలను బాగు చేయడం మినహా ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పథకం ఏదో చెప్పాలని బీజేపీకి సవాల్ విసిరారు. దేశం మొత్తానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఢిల్లీలోని బీజేపీ సర్కారును గద్దె దింపే కార్యక్రమం మొదలైందని కడియం వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో కేసీఆర్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. కేసీఆర్‌ను రాష్ట్రానికే పరిమితం చేసేందుకు మిషన్ తెలంగాణ అని బీజేపీ అంటున్నదన్నారు. మిషన్ తెలంగాణ కార్యక్రమం చేపడితే బీజేపీకి ఉన్న పునాది కూడా పోవడం ఖాయమని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ హయాంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ పురుడుపోసుకోవడంలో అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్య మంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పుడు కెసిఆర్ అంతకుమించిన ప్రధాన పాత్రపోషిస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్‌తో బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ మద్దతుతో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కొంతకాలం కేంద్రంలో పనిచేసింది. నిజానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంతో స్నేహ సంబంధాలనే కోరుకున్నారు. అభివృద్ధికి సహకారం అందించవలసిందిగా కేంద్రంలోని బీజేపీని




అభ్యర్థించారు. కానీ బిజెపికి రాష్ట్రాలను అభివృద్ధి చేయాలన్న కాంక్ష లేదన్నారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ మొదలెట్టిన ప్రత్యామ్నాయ ప్రయత్నం విజయవంతం అవుతుందన్నారు. ప్రత్యామ్నాయ వేదిక అయిన బిఆర్ఎస్‌ను ఏర్పాటు చేసి మోడీని గద్దె దించేందుకు సమరశంఖం పూరించారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా గొంతు కలుపుతున్న మహారాష్ట్ర, తమిళనాడు, పశ్చిమబెంగాల్ నేతలతో పోల్చితే తెలంగాణ సిఎం కెసిఆర్ సమర్థ నేత అని అన్నారు. నరేంద్ర మోదీ వ్యతిరేక ఉద్యమానికి కేసీఆర్ నాయకత్వం వహించడానికి ఇతరులకు అభ్యంతరాలు లేవని అన్నారు. ఇకపై తాను పూర్తి స్థాయిలో జాతీయ రాజకీయాలపైనే దృష్టి పెడతానని కేసీఆర్ ప్రకటించడంతో ఓ రకంగా బిజెపికి వణుకు పుట్టిందని అన్నారు. కెసిఆర్‌తో కలసి వచ్చే వారి సంఖ్య కూడా పెరుగుతోందని అన్నారు. బీజేపీనే మళ్లీ అధికారం లోకి వస్తే పరిస్థితి ఏమిటన్నదే ఇప్పుడు అందరిలోనూ చర్చగా మారిందన్నారు. బిజెపికి అంత సీన్ లేదని రానున్న రోజుల్లో మరింత స్పష్టత రాగలదని కడియం అన్నారు. అందుకే ఇప్పుడు ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో ప్రతిగడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మాజీమంత్రి కడియం అన్నారు. ప్రతి ఊరిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల ఆశీస్సులే ప్రభుత్వానికి అండ అని అన్నారు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని కడియం తెలిపారు.

# రియల్ సంస్థల పన్నుల ఎగవేత

### ఏకకాలంలో పలు సంస్థల్లో ఐటి దాడులు
### గూగి సంస్థ కార్యాలయాల్లో సోదాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** హైదరాబాద్‌లో మరో సారి ఐటీ దాడులు కలకలం సృష్టించాయి. నగరంలోని రియల్ ఎస్టేట్ సంస్థలపై ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు దాడులు




చేస్తున్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని గూగి ప్రాపర్టీస్ సంస్థ ప్రధాన కార్యాలయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫార్మా హిల్స్, వండర్ సిటీ, రాయల్ సిటీతోపాటు పలు రియల్ ఎస్టేట్ కంపెనీలపై దాడులు కొనసాగుతున్నాయి. ఏకకాలంలో నగరంలోని 20 చోట్ల అధికారులు తనిఖీలు చేపట్టారు. గత నెలాఖరున కూడా హైదరాబాద్‌లోని నాలుగు స్థిరాస్తి సంస్థలపై ఆదాయ పన్ను శాఖ భారీఎత్తున దాడులు నిర్వహించింది. ఎస్ఆర్ నగర్‌లోని వసుధ సంస్థ ప్రధానకార్యాలయంతోపాటు మాదాపూర్, జీడిమెట్లలోని రియల్ ఎస్టేట్ కంపెనీల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయ సంస్థలు నిర్వహిస్తున్న వ్యాపారా లావాదేవీలు, చెల్లిస్తున్న ఆదాయపన్నుకు వ్యత్యాసం ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచే గూగి ప్రాపర్టీస్‌లో ఐటీ సోదాలు చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఏకకాలంలో 20 చోట్ల సోదాలు నిర్వహిస్తోంది. గూగి ప్రాపర్టీస్‌కు చెందిన ఆరు బ్రాంచ్‌లలో సోదాలు కొనసాగాయి. ఫార్మ హిల్స్, వండర్ సిటీ, రాయల్ సిటీ పేరుతో భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను గూగి ప్రాపర్టీస్ చేపడుతోంది.

రియల్ ఎస్టేట్‌తో పాటు గూగి ప్రాపర్టీస్ పలు వ్యాపారాలు నిర్వహిస్తోంది. వస్తున్న ఆదాయానికి చెల్లిస్తున్న పన్నుకు మధ్య ఐటీ అధికారులు భారీ వ్యత్యాసం గుర్తించారు. గూగి ప్రాపర్టీస్ 2017లో ప్రారంభమైంది. ఐదేళ్ల కాలంలో నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆరు బ్రాంచులకు విస్తరించింది. ఐదవ వార్షికోత్సవం సందర్భంగా టోలిచౌకిలో నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఒకరిద్దరితో మొదలై ప్రస్తుతం 13000 మంది అసోసియేట్స్‌తో ఈ సంస్థ నడుస్తోంది. ఇప్పటికే వందల ఎకరాల్లో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. సాగర్ హైవే, వరంగల్ హైవే, శ్రీశైలం హైవే, విజయవాడ హైవే వైపు పలు ప్రాజెక్టులను గూగి ప్రాపర్టీస్ నిర్వహిస్తోంది.

## పుట్టిన ఆసుపత్రికి ఎంపిల్యాడ్స్ నిధులు

### మంజూరు పత్రాన్ని మంత్రి హరీష్‌కు అందించిన సంతోష్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** తన జీవితంలో పెట్లబుర్జు హాస్పిటల్‌కు ప్రత్యేక స్థానం ఉందని ఎంపీ సంతోష్‌కుమార్ అన్నారు. తాను పుట్టిన పెట్లబుర్జు దవాఖాన అభివృద్ధికి గతంలో ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి



రూ.కోటి కేటాయించారు. ఇందులో భాగంగా తొలి విడుతగా రూ.50లక్షల మంజూరు పత్రాన్ని మంగళవారం ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాలతికి అందజేశారు. మిగతా రూ.50లక్షలను వచ్చే ఆర్థిక సంవత్సరం నిధుల నుంచి విడుదల చేయనున్నట్లు ఎంపీ తెలిపారు. పెట్లబుర్జు ఆసుపత్రి అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని, తనతో పాటు తన మిత్రులు కూడా ఆసుపత్రి అభివృద్ధికి సహకరించేలా కృషి చేస్తానని ఎంపీ సంతోష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఎంపీ సంతోష్ కుమార్ తాను జన్మించిన దవాఖాన అభివృద్ధిపై చూపించిన ఆసక్తి మిగతా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## మహిళా కమిషన్ బాధ్యతలు స్వీకరించిన కుష్బూ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ప్రముఖ నటి, రాజకీయ నాయకురాలు కుష్బూ సుందర్ జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు అందివచ్చిన ఈ



అవకాశం అత్యంత గొప్పదన్నారు. మహిళపై జరిగే అరాచకాలకు వ్యతిరేకంగా తన గొంతుకను బలంగా వినిపిస్తానని చెప్పారు. తనపై విశ్వాసంతో తనకు ఇంత గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ మహిళా కమిషన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని కుష్బూ సుందర్ పేర్కొన్నారు. కాగా, సోమవారం జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా నామినేట్ అయిన కుష్బూ ఇవాళ బాధ్యతలు స్వీకరించారు.

### పాదయాత్రకు అనుమతి కోసం

## ఎన్నిసార్లు వస్తారు..?

### వ్యక్తులను టార్గెట్ చేసి మాట్లాడడమెందుకు
### షర్మిలకు హైకోర్టు ప్రశ్నలు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** ప్రజా ప్రస్థానం పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని వైఎస్ షర్మిల వేసిన పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. షర్మిల పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు..



ఎన్నిసార్లు పాదయాత్ర అనుమతి కోసం వస్తారని ప్రశ్నించింది. హైకోర్టు ఇచ్చిన కండిషన్లను ధిక్కరించి మాట్లాడుతోందని జీపీ కోర్టుకు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై వైఎస్ షర్మిల చేసిన అభ్యంతరకర వ్యాఖ్యల వీడియోను న్యాయస్థానానికి ఇచ్చారు. అయితే... ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేసిన వ్యాఖ్యలపై మాత్రమే షర్మిల స్పందించారని ఆమె తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు.. ఒక మహిళపై అలాంటి వ్యాఖ్యలు చేస్తే సహిస్తారా అని ప్రశ్నించింది. అసలు వ్యక్తులను టార్గెట్ చేసి ఎందుకు మాట్లాడుతున్నారని హైకోర్టు నిలదీసింది. మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని షర్మిలకు సూచించింది. దీనిపై పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని షర్మిల తరపు న్యాయవాదికి హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే శుక్రవారానికి వాయిదా వేసింది.

### బాలుడు ప్రదీప్ కుటుంబానికి

## పదిలక్షల పరిహారం: జిహెచ్ఎంసి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** అంబర్ పేటలో కుక్కల దాడిలో




ప్రాణాలు కోల్పోయిన ఐదేళ్ల బాలుడు ప్రదీప్ కుటుంబానికి జీహెచ్ఎంసీ పరిహారం ప్రకటించింది. జీహెచ్ఎంసీ రూ. 8లక్షలు,అలాగే కార్పొరేటర్ల నెల జీతం రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.10 లక్షలు ఇవ్వాలని నిర్ణయించింది. మరో వైపు నగరంలో వీధి కుక్కల బెడదపై నివారణకు కమిటీ వేయాలని తీర్మానించింది. ప్రదీప్ మృతి చెందిన ఘటనను హైకోర్టు ఇప్పటికే సుమోటగా తీసుకుని ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కుక్కలు వీధుల్లో తిరగకుండా ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను మార్చి 16 కు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జిహెచ్ఎంసి అత్యవసరభేటీలో అనేక అంశాలను చర్చించింది.

**చిత్రమాలిక**









### శాతవాహన హైస్కూల్‌లో

## సైన్స్ డే వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు చేసిన అనేక ప్రదర్శనాశాలు విశేషంగా ఆకట్టుకొన్నాయి.

ర్వాహకులు శ్రీపాద సహాయం సుందర పర్యవేక్షణలో విద్యార్థులకు ఉపాధ్యాయులు అనుశ్రీ, ఆర్. దివ్య, టి. హారిక, ముసకానా, అనూష, శ్రావణి, రాధి, హరి ప్రసాద్, రషీద్, నవీన్ కుమార్, రమేష్‌లు సహకరించారు.















## తెలంగాణకు శాపంగా కెసిఆర్ పాలన

### మార్చి10న తెలంగాణ బచావో సదస్సు
### పోస్టర్ విడుదల చేసిన కోదండరామ్

**హైదరాబాద్, ఫిబ్రవరి28 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ వైఖరి తెలంగాణ ప్రజల పట్ల శాపంగా మారిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం ఆరోపించారు. కేసీఆర్ ఒక్కరి వల్ల తెలంగాణ రాలేదని.. ప్రజల పోరాటం వల్లే వచ్చిందని చెప్పారు. మిలియన్ మార్చ్ స్పూర్తితో మార్చి 10న తెలంగాణ బచావో సదస్సు నిర్వహించను న్నామని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో తెలంగాణ బచావో సదస్సు పోస్టర్‌ను కోదండరాం విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకారులంతా ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో భవిష్యత్తు కార్యచరణను రూపొంది స్తామన్నారు. భూ



ఆక్రమణలతో కేసీఆర్ కుటుంబం ఆస్తులు పెంచుకుంటోందని కోదం డరాం విమర్శించారు. బీఆర్ఎస్ నేతల భూ ఆక్రమణలకు ధరణి ఉపయోగపడుతుందని ఆరోపించారు. కేసీఆర్ రెండు ముఖాలతో వ్యవహరిస్తున్నారని కోదండరాం మండిపడ్డారు. ఢిల్లీలో అత్యంత ప్రజాస్వామ్య వాదిగా.. తెలం గాణలో నియంతృత్వ వాదిగా వ్యవహరిస్తున్నారని కోదండరాం వ్యాఖ్యానించారు.

## చిట్యాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### మిత్రులతో అనుబంధం పంచుకున్న గుత్తా


**నల్లగొండ,ఫిబ్రవరి28(ప్రజామంటలు):** చిట్యాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1969-70 పదో తరగతి పూర్వ విద్యార్థుల తన స్నేహితులతో కలిసిపోయి, అందర్నీ ఆప్యాయంగా పలుకరించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. తమకు చదువు చెప్పిన ఐదుగురు



ఆత్మీయ సమ్మేళనంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన మిత్రులతో కలిసి సందడి చేశారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి విద్యార్థి జీవితానికి సంబంధించిన జ్ఞాపకాలను నెమరు వేసు కున్నారు. మండలి చైర్మన్ హోదాలో ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి.. ఉపాధ్యాయులను ఆహ్వానించగా, ముగ్గురు హాజరయ్యారు. ఆ ముగ్గురు ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా తమ కుటుంబాలతో కలిసి హాజరయ్యారు. మొత్తం 44 మందికి గానూ ఇప్పటికే 9 మంది చనిపోయారు. మిగిలిన 35 మంది గెట్ టు గెదర్‌కు హాజరయ్యారు.

# నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో రూట్స్ కిడ్జీ ప్లే స్కూల్ లో నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో






పాల్గొని విద్యార్థులు చేసిన పలు ప్రయోగాలను ఆసక్తిగా తిలకించి విద్యార్థులను అభినందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమాకాంత్, ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాలలో టైలర్స్ డే

**కొడిమ్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** కొడిమ్యాల మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. టైలర్స్ డే ను పురస్కరించుకొని మేరు



సంఘం ఆధ్వర్యంలో శంకరదాసమయ్య కు పూలదండ వేసి కేక్ కట్ చేసినారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు దీకొండ గంగాధర్ ఉపాధ్యక్షులు సోమ నర్సయ్య మరియు సంఘ సభ్యులు రామగిరి నారాయణ, రాపర్తి నర్సింగరావు, దీకొండ స్వామి, సోమ వెంకటి, రాపర్తి మీనయ్య, దీకొండ వేణు, దీకొండ గణేష్, దీకొండ శ్రీనివాస్, సోమ గణేష్, రాపర్తి నవీన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేత

**తరిగొప్పుల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మండలంలోని మొద్దగట్టు నగరంలో ఆకుల తిరుపతి ఇటీవల మరణించగా అతని బాల్యమిత్రులు వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసినారు ఈ కార్యక్రమంలో తాటి సుధాకర్, ఆసరి మల్లేష్, గుంటి గట్టయ్య, కందుల శంకర్ లింగం, దోకి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**కొడిమ్యాల ఫిబ్రవరి 28 ( ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్ విద్యా భారతి విద్యాసంస్థలలో జాతీయ సైన్స్ డే ని




పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ వాటి పరికల్పనలు ప్రదర్శించారు. వివిధ రకాల కాలుష్యాలు వాటి నివారణ, చంద్రయాన్ - 2 మోడల్స్, హెూలో గ్రామ్, సోలార్ సిస్టం, వాటర్ సైకిల్, హైడ్రాలిక్ లిఫ్ట్, థర్మల్ విద్యుత్, సోలార్ ఎనర్జీ, టెలి కమ్యూనికేషన్ మోడల్స్, రెయిన్ వాటర్ రీసైక్లింగ్, బయోడైవర్సిటీ మోడల్, రెస్పిరేటరీ సిస్టం, హ్యూమన్ హార్ట్, గ్లోబల్ వార్మింగ్, వాటర్ ప్యూరిఫైయర్ వివిధ రకాల పనిముట్లు వాటి పనితీరును విద్యార్థులు కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు అతిథులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం దీకొండ అశోక్, ఇక్బాల్ ఖాన్, దీకొండ చంద్రశేఖర్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ ఉపసంహరణే శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** మాస్టర్ ప్లాన్ ముసాయిదా ఫిబ్రవరి 28 తో గడువు ముగియడంతో మాస్టర్ ప్రాన్ ప్రభావిత గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం స్థానిక ఇందిరా భవన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.... మాస్టర్ ప్లాన్ అమలుతో ప్రభావితమయ్యే గ్రామాల గ్రామసభల తీర్మానం పొంది, ప్రజల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా అమలు చేయడం మాస్టర్ ప్లాన్ మౌలిక సిద్ధాంతం. మాస్టర్ ప్లాన్ మౌలిక సిద్ధాంతానికి భిన్నంగా గ్రామాలలో కనీసం గ్రామసభ కూడా నిర్వహించలేదు. ధరూర్, నర్సింగాపూర్, తిమ్మాపూర్, తిప్పన్నపేట హస్నాబాద్, లింగంపేట్, అంబారి పేట్, మోతే, కండ్లపల్లి తదితర గ్రామాలను మాస్టర్ ప్లాన్లు చేర్చడంతో ప్రజలు ఆందోళన బాట పట్టారు. కోట్లాది రూపాయల విలువైన తమ భూములను రిక్రియేషన్, పబ్లిక్ సెమీ పబ్లిక్, ఇండస్ట్రియల్ జోన్లలో ఏర్పాటు చేయడంతో హక్కులు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. పాలపొంగు పై నీళ్లు చల్లినట్లుగా కేవలం మున్సిపల్ తీర్మానం చేసి చేతులు దులుపుకుంది. జగిత్యాల మున్సిపల్ పాలకమండలి జనవరి 20న తీర్మానం ఆమోదించి, 25న ప్రభుత్వానికి నివేదించారు. నెల రోజులు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. మాస్టర్ ప్లాన్ తాత్కాలిక నిలుపుదల మెడపై కత్తి వేలాడుతున్నట్లేనన్నారు. మాస్టర్ ప్లాన్ తో ప్రభావిత గ్రామాలను వివిధ జోన్ల నుండి తొలగిస్తున్నట్లు ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిసిసి సభ్యులు గిరినాభూషణం, పిసిసి ఆర్గనైజింగ్



సెక్రటరీ బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, రమేష్ రావు, రాధా కిషన్, మెరుగు లక్ష్మణ్, కాంగ్రెస్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మన్సూర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా మధు, మహిపాల్, లైసెట్టి విజయ్, బీరం రాజేష్, బర్ల గంగాధర్, రవి, వేణు, నాయకులు పాల్గొన్నారు.

# టీఎస్ ఐ.సెట్. నోటిఫికేషన్ విడుదల

**హన్మకొండ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి ఎం.సి.ఏ, ఎం.బి.ఏ. కోర్సుల్లో అడ్మిషన్లు పొందడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రం లో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో మే 26, 27 వ తేదిల్లో అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, కే యూ వైస్ ఛాన్సలర్ ప్రొ. తాటికొండ రమేష్ లు వెల్లడించారు. ఐసెట్ కు 14 ప్రాంతీయ కేంద్రాలను, అలాగే 75 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న నోటిఫికేషన్ విడుదల కాగా మార్చి 06 నుండి మే 06 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు దరఖాస్తు రుసుము రూ550 లు, ఇతరులకు రూ.750 లు ఉంటుందని తెలిపారు. రూ.250 అపరాధ రుసుముతో మే 12వ తేదీ వరకు, రూ.500 రూపాయల అపరాధ రుసుముతో మే 18 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. హాల్ టికెట్ ను మే 22 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, ఈ పరీక్షను మే 26, 27 తేదీలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మరియూ, సాయంత్రం 2:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడునని తెలిపారు. ఈ పరీక్ష ఫలితాల తొలి కీ జూన్ 5న విడుదల చేస్తామని, అభ్యంతరాలు ఉంటే జూన్ 08 వరకు తెలుపాలని కోరారు. పూర్తి ఫలితాలను జూన్ 20న విడుదల చేస్తామన్నారు. దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా సమర్పించవచ్చునని, పూర్తి వివరాలను టీఎస్ ఐసెట్ వెబ్సైట్లో పొందుపరిచామని ఐసెట్ కన్వీనర్ ప్రొ పి.వరలక్ష్మి తెలిపారు. కే యూ రిజిస్ట్రార్ ప్రొ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.




# దేవస్థానానికి 41.34 లక్షల హుండీ ఆదాయం

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి రూ. 41.34 లక్షల హుండీ ఆదాయం లభించింది. శుక్ర వారం దేవస్థానంలోని వివిధ ఆలయాలలో ఉన్న హుండీలను 09-12-2022 నుండి 28-02-2023 వరకు 81 రోజులకు సంబంధించి విప్పి లెక్కించగా మొత్తం ఆదాయము 41,34,313 లు నగదు రూపంలో లభించాయి. మిశ్రమ బంగారము 75 గ్రాములు, మిశ్రమ వెండి 5 కిలోల 420 గ్రాములు, మరియు విదేశి నోట్లు 124 లభించాయి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ అధ్వర్యంలో, ఎ.చంద్రశేఖర్, సహాయ కమీషనర్, దేవాదాయశాఖ, కరీంనగర్, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. శ్రీనివాస్, దేవస్థాన పునరుద్దరణ కమిటీ చైర్మన్ ఇందారపు రామయ్య, సభ్యులు గందె పద్మ శ్రీనివాస్, అక్కెనపెల్లి సురేంధర్, వీరవేని కొమురయ్య, చుక్క రవి, స్థంభంకాడి మహేష్, ఇనగంటి రమ వెంకటేశ్వర్ రావు, గునిశెట్టి రవీంధర్, పల్లెర్ల సురేంధర్, వేముల నరేష్, దేవస్థాన సూపరింటెండెంట్ డి. కిరణ్, ఉప ప్రధాన అర్చకులు శ్రీ నేరళ్ళ శ్రీనివాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఎ. శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి జక్కు దేవేంధర్, తిరుమల సేవా గ్రూప్ సభ్యులు, కరీంనగర్, ధర్మపురి, లక్షేటిపేట సేవకులు, ఇతరులు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, పోలీస్ సిబ్బంది, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# సెయింట్ మేరీస్‌లో ఘనంగా ఐనస్టాటిక్ సైన్స్ ఫేర్

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):**జనగామ జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్ గల సెయింట్ మెరిస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపల్ జైమోన్ థామస్ ల ఆధ్వర్యంలో ఘనంగా ఐన్ స్టాటిక్ సైన్స్ ఫేర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.సి.పి. సీతారాం విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడుతూ.... నేనొక సైన్స్ విద్యార్థి అని, ఈనాటి కార్యక్రమాలను తిలకిస్తుంటే నేను గడిపిన నా చిన్ననాటి సంగతులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. సైన్స్ అంటే మన చుట్టూ ఉన్న ప్రతిదీ సైన్స్ అని , మనం పీల్చే గాలి, మనం వదిలే గాలి కూడా సైన్స్ అని సైన్స్ తోనే మన జీవితం అని మనం చేస్తున్న ప్రతి పని సైన్స్ అని విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని చదువును కష్టంగా కాకుండా ఇష్టం తో చదివి అద్భుతాలనుసృష్టించాలని విద్యార్థులకు తెలిపారు. డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మతను వెలికి తీయడానికి ఇలాంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, గణిత , సాంఘిక సబ్జెక్టులకు సంబంధించి 120 ఎగ్జిబిట్స్ పుడ్మేళా, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఫన్నీ గేమ్స్ కూడా నిర్వహించామని, దాదాపుగా తొమ్మిది వందల మంది పేరెంట్స్ వచ్చి వారి చిన్నారులు ప్రదర్శించిన మోడల్స్ ను తిలకించి అభినందిచారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జైమోన్ థామస్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి.



# స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

**కోరుట్ల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ఐలాపూర్ గ్రామంలో అరె కటిక సంఘం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరుతూ ఆరె కటిక నాయకులు మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుకు వినతి పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా అరె కటికె సంఘం నాయకులు మాట్లడుతూ.... స్మశాన వాటికకు స్థలం కేటాయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. తక్షణమే స్థానిక తహశీల్దార్ కు ఫోన్ చేసి స్థల సేకరణ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆరెకటిక సంఘం జిల్లా అధ్యక్షులు గొడికే అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోయిల్ కర్ చంద్రశేఖర్, మండల అధ్యక్షులు గొడికె రాజ్ కుమార్, ఐలాపూర్ గ్రామ అధ్యక్షుడు గొడికె కిషన్, గొడికె మురళి తదితరులు పాల్గొన్నారు.

# కోరట్ల విశ్వశాంతి హైస్కూల్లో డా. సీవీ రామన్ జయంతి వేడుకలు

**కోరుట్ల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** కోరట్ల పట్టణములోని విశ్వశాంతి హైస్కూల్లో సీవీ రామన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కరస్పండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సీవీ రామన్ మాదిరిగా ఏదయినా సాధించి, షోదించాలని అన్నారు. విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, బిక్షపతి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గంభీర్ పూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరము

**కోరుట్ల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** గంభీర్ పూర్ గ్రామ సర్పంచ్ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయితి కార్యాలయంలో ఉచిత ఆరోగ్య శిబిరము నిర్వహించారు. సాయిరాం ఆసుపత్రి కోరుట్ల వైద్యురాలు, ప్రముఖ స్త్రీల వైద్య



నిపుణులు డా. అనురాధ గోపాల్ సుమారు 100, మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. మహిళల ఆరోగ్యం గురించి అవగాహన, తీసుకొనే జాగ్రత్తల గురించి మెనోపాజ్ లో వచ్చే ఆరోగ్య సమస్యలు వాటి నివారణ గురించి వివరించారు. అనంతరం గంభీర్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ ఫేర్ ను డా. అనురాధ ప్రారంభించారు.

# సర్దార్ పటేల్ కాలేజీలో మెగా జాబ్ మేళా

**ఇంటర్వ్యూలకు హాజరైన 700 విద్యార్థులు**

**100 మంది ఎంపిక**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో మంగళవారం యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ నిర్వహించిన మెగా జాబ్ మేళా (క్యాంపస్ సెలక్షన్) కు స్పందన కనిపించింది. జాబ్ మేళాకు హాజరైన 700 మంది స్టూడెంట్స్కు 26 వివిద కంపెనీలకు చెందిన హెచ్.ఆర్ మేనేజర్స్ ఇంటర్వ్యూలు నిర్వహించి, వందమందిని ప్రాథమికంగా సెలక్ట్ చేశారు. జాబ్స్ కు




ఎంపికైన విద్యార్థులను కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎన్.హేమలత అభినందించి, అపాయిమెంట్ లెటర్స్ ను అందచేశారు. తమ కాలేజికి చెందిన 800 మంది విద్యార్థులకు గత 2 ఏండ్లలో పలు కార్పొరేట్ కంపెనీల్లో జాబ్స్ ఇప్పించామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈమేరకు కాలేజీలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి ఇంద్రసేనారెడ్డి, యునైటేడ్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ శివానంద్, రవికుమార్, విద్యాజ్యోతి, వినూత, గౌతమి, ఇంద్రాణి, జ్యోత్స్న, సిబ్బంది పాల్గొన్నారు.

## నాసా పరీక్షల్లో అంతర్జాతీయ మొదటి స్థానం ఎడ్మల శ్రీహన్ రెడ్డి

**జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** నాసా పరీక్షల్లో అంతర్జాతీయ స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన మల్లాపూర్ మండలం సిర్పూర్ గ్రామానికి చెందిన




విద్యార్థి ఎడ్మల శ్రీహన్ రెడ్డిని మెట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అభినందించిన జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు డా. కల్వకుంట్ల సంజయ్.

## పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

**బౌద్ధనగర్ లో స్వచ్ఛ్ భారత్ అవగాహన ర్యాలీ**

**బౌద్ధనగర్ కార్పొరేటర్ కంది శైలజ**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 ( ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని బౌద్ధనగర్ డివిజన్ లో మంగళవారం రాంకీ శానిటేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెత్తను




ఆరుబయట పడేయవద్దని, జీహెచ్ఎమ్సీ ఇచ్చిన డబ్బాల్లో తడి, పొడి చెత్తను వేరుగా వేయాలని విజ్ఞప్తి చేశారు. ర్యాలీలో అపోలో స్కూల్ విద్యార్థులు పాల్గొని, స్వచ్ఛ్ భారత్ నినాదాలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని, బస్తీలు, కాలనీలు పరిసరాలు క్లీన్ గా ఉంచడానికి జీహెచ్ఎమ్సీ సిబ్బందితో ప్రజలు సహకరించాలని కార్పొరేటర్ కంది శైలజ కోరారు. ర్యాలీలో రాంకీ సంస్థ ఇంచార్జీ మానస, శ్రవణ్ కుమార్, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పి.హెచ్.డి. కేటగిరి-2 పరీక్షా ఫలితాల విడుదల

**హన్మకొండ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** నవంబర్ 25 - 27 తేదిల్లో నిర్వహించిన కాకతీయ విశ్వవిద్యాలయ పి.హెచ్.డి. కేటగిరి-2 ప్రవేశాల



పరిక్షా ఫలితాలను నేడు వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ విడుదల చేసారు. మొత్తం 3575 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 2447 మంది హాజరైనట్టు, ఫలితాలను విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kuonline.co.in లో చూడవచ్చు అని, వారి హాల్ టికెట్, పుట్టిన తేది ఆధారంగా వారికీ వచ్చిన మార్క్ లను చూడవచ్చు, డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని అయన తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు, పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి. మల్లారెడ్డి, అడ్మిషన్ ల సంచాలకులు ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

## మా జీవనోపాధిపై దెబ్బకొట్టకండి

**చిరువ్యాపారుల ఆవేదన**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** రెక్కాడితే గాని డొక్కాడని తమ చిరువ్యాపారుల జీవనోపాధిపై దెబ్బకొట్టవద్దని గాంధీ ఆసుపత్రి తోపుడు బండ్లపై చిరు వ్యాపారాలు చేసుకునే వాళ్ళు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గాంధీ ఆసుపత్రి మెయిన్ గేట్ సమీపంలో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా తాము ఏదో చిన్న దుకాణాలు పెట్టుకుని, జీవనం సాగిస్తున్నామని వారు పేర్కొన్నారు.



కొందరు గాంధీ ఆసుపత్రి ఎదురుగా నిత్యం అన్నదానలు నిర్వహిస్తున్నారని, అక్కడ తిన్నవారు ప్లేట్లు, గ్లాసులను రోడ్డుపైనే వేస్తుండటంతో జీహెచ్ఎమ్సీ అధికారులు తమ వలనే చెత్త, చెదారం పోగు అవుతుందని భావిస్తున్నారని వారు వాపోయారు. ఇటీవల తాము మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ను కలసి తమ బాధలను మొరపెట్టుకున్నామని, అందుకు స్పందించిన మంత్రి వెంటనే జీహెచ్ఎమ్సీ అధికారులకు ఫోన్ చేసి, చిరు వ్యాపారులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పారని వారు తెలిపారు. తాము గాంధీ పరిసరాల్లో చెత్త వేయడం లేదని, తమ పట్ల కరుణించి, అధికారులు తమ జీవనోపాధిని కాపాడాలని వారు వేడుకున్నారు.

### ప్రత్యేక ఫాస్ట్ ట్రక్ కోర్టు ఏర్పాటు చేసి

## సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ప్రత్యేక ఫాస్ట్ ట్రక్ కోర్టు ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి దోషులను శిక్షించాలని, మహమ్మద్ సైఫ్ అలీని, కేఎంసి ప్రిన్సిపాల్, హెచ్వోడి ఎంజీఎం సూపర్డెంట్ తక్షణమే ఉద్యోగం నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని, మృతి పై న్యాయ విచారణ జరిపించాలని జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట మహిళా సంఘాలు గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో కళ్ళ కు నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాకు చెందిన గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ జనగామ జిల్లాకు చెందిన గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించిన తీరు సంతోషదాయకం కానీ దోషులను సస్పెండ్ చేయకపోవడం సిగ్గుచేటుని, తక్షణమే అధికారులను సస్పెండ్ చేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని బాధిత డాక్టర్ ప్రీతి కుటుంబానికి గ్రేడ్ వన్ ఉద్యోగం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా హైదరాబాదులో 1000 గజాల ఇంటి స్థలం ఇచ్చి నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బొకే చందు నాయక్ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఇవి అహల్య గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర రాజేందర్ నాయక్ ఎల్ హెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు లాకావత్ నరేష్ నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు లాల్మా నాయక్, ప్రముఖ డెంటల్ డాక్టర్ రఘు



నాయక్, గానుగుపాడు మాజీ ఎంపీటీసీ కాలురామ్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్ నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు అజ్మీర సురేష్ నాయక్, తేజావత్ గణేష్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు శివరాం భాస్కర్, ఉప సర్పంచ్ల ఫోరం నర్మెట అధ్యక్షులు కొమురెల్లి నాయక్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**వేలేరు ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** వేలేరు మండలం లోని జెడ్పిహెచెస్ వేలేరు, ఎర్రబెల్లి, పీచర, కన్నారం, మల్లికుదుర్ల, టిఎస్ఆర్ఈఐఎస్, కేజీబీవీ తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఉపాద్యాయులు, విద్యార్థులు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు సైన్స్ క్విజ్, సైన్స్ రంగోలి, సైన్స్ ప్రయోగంలు, మెమరీ టెస్ట్, స్కూల్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు . జెడ్పిహెచెస్ వేలేరు పాఠశాలలో పాల్గొన్న 5 టీమ్ లు 20 మంది విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఆయా పాఠశాలల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉపాద్యాయులు బహుమతులను అందజేశారు. వక్తలు మాట్లాడుతూ.... జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని దేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించంది. భారత్ గడ్డపైనే చదువుకుని, తలమానికమ్మైన పరిశోధనలు జరిపి సైన్స్లో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి రామన్ అని అతని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు నాగకుమారి, మాధవి, సైన్స్ ఉపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ , సీను విద్యానంద్, వీరయ్య, రాధిక, సిఆర్పిలు





మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేశ్, రాజ్ కుమార్ ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డా. ప్రీతి నాయక్ నిందితులకు బహిరంగంగా ఉరిశిక్ష విధించాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ర్యాగింగ్ రూపంలో ప్రాణాలని కోల్పోయిన డాక్టర్. ప్రీతి నాయక్ కుటుంబానికి న్యాయం చేసి దానికి కారకులైన కళాశాల యాజమాన్యం సైఫ్ నిందితులని బహిరంగంగా ఉరిశిక్ష విధించాలని జనగామ జిల్లా శ్రావణ యూత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా నెహ్రూ పార్క్ నుంచి చౌరస్తాలో యూత్ నాయకులు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవరాజ్ పింకు మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన చదువు చదివి పది మందికి సేవ చేయాలనే ఒక గొప్ప సంకల్పంతో ఒక ట్రైబల్ అమ్మాయిని వేధిస్తే ఈ రకంగా సుసైడ్ కి సిద్ధపడి ఉంటుందన్నారు. ప్రధాన కారకుడైన సైఫ్, కళాశాల యాజమాన్యం ప్రధాన నిందితులని అన్నారు. ప్రీతి తల్లిదండ్రులు ఎన్ని సార్లు కళాశాల వారికి తెలిపిన పట్టించు కోలేదని, అన్నారు. ప్రభుత్వం వచ్చాక అమ్మాయిలా భద్రత పెరిగింది అని చెప్పి సంకలు గుద్దుకునే నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మంచి జరిగితే ప్రభుత్వ నాయకుల ఖాతాలో వేసుకొని అన్యాయం జరిగితే మాత్రం రాజకీయంగా తొక్కేయడం సమాజానికి చేటు అన్నారు. ప్రీతి నాయక్ కుటుంబానికి ప్రభుత్వమే న్యాయం చేసేలా వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం చేసే వారుంటే ఉద్యోగం కల్పించి ఎక్స్గ్రేషియా కింద 50 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్, శివ యశ్వంత్, అభిషేక్, హైలాస్ అర్జున్, రాకేష్, రాము ప్రణయ్, సాయి, తేజ, ప్రవీణ్, శ్రావణ్, ఫైసల్ సల్మాన్, అశ్విన్ రాజేష్ సోఫియా, అమీర్, అక్షిత్, టిల్లు, రాజేష్, రవితేజ శివ కిరణ్, సాయి, తేజ పవన్, ఫైజల్, సోఫియాన్ అంజాద్ ఉదయ్ పాల్గొన్నారు.

### ప్రజా గోస బిజెపి భరోసా


## కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**నర్మెట్ట పిబ్రవరి 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని బొమ్మకుర్ గ్రామంలో శక్తి కేంద్రాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. శక్తి కేంద్ర ఇన్చార్జ్ గోపాల చారి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఇంచార్జ్ సరికొండ విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూ......కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి దుర్వినియోగం చేస్తుందని తెలంగాణ రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం పథకాలతోనే అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని కేవలం ఒక కుటుంబం మాత్రమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాగుపడిందని అది కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కల్వకుంట్ల కుటుంబాన్ని బిఆర్ఎస్ పార్టీని రానున్న రోజుల్లో బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ప్రజలు అనేక సమస్యలతో శతమాతమవుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఓపెన్ కాస్ట్ లను బంద్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజల బ్రతుకులో మట్టికొట్టడాని



విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కేసిఆర్ నిరంకుశ వ్యతిరేక పాలనను మరియు వైఫల్యాలను రాష్ట్రంలోని గ్రామగ్రామానికి తెలుపడం కోసమే ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ యొక్క ఉద్యేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగూర్ భాస్కర్, సందీప్, అశోక్, రాజు, సురేష్, సంతోష్ మరియు బిజెపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**జనగామలో గత సంవత్సరం నుండి శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కు ( వైష్ణవి) ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా సోషల్ మీడియా, కరపత్రాలతో తప్పుడు సమాచారం అందించి విద్యార్థులను తల్లితండ్రుల నుండి ఫిజులు వసూలు చేస్తుందని, దీనిని అరికట్టాలని కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం**



## జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా జక్కు పద్మ

**ధర్మపురి ఫిబ్రవరి 28 ( ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలిగా ఏకగ్రీవ ఎన్నికైన సందర్భంగా జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ధర్మపురి మున్సిపాలిటీ 11 వార్డు



కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ జక్కు పద్మను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహరాజు ప్రసాద్, వేముల రాజేష్, అశెట్టి శ్రీనివాస్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో పదవి విరమణ చేసిన సందర్భంగా జక్కు రవీందర్ - పద్మ దంపతులను సన్మానించిన జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## మధు బాపుకు దుబాయ్‌లో సన్మానం

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రానికి చెందిన ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు మధు బాపు శాస్త్రి దుబాయ్ లో ఎక్సెన్సీ అవార్డును అందుకున్నారు. దుబాయ్ లో కేంద్ర సాంస్కృతిక శాఖ, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్, దుబాయ్ తెలంగాణ సొసైటీ సహకారంతో కళ 10వ వార్షికోత్సవం సందర్భంగా ఎన్టీఆర్, ఘంటసాల





శత జయంతి ఉత్సవాలను దుబాయ్ లో నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాలకు చెంది న 10 మంది లబ్ధ ప్రతిష్టులను ఎంపిక చేసి వారికి ఎక్సెన్స్ అవార్డులను అందజేశారు. వారిలో మధు బాపు శాస్త్రి కూడా ఉన్నారు. స్వాతి వార పత్రిక వేమూరి బలరాం, గాయకుడు ఘంటసాల కోడలు పార్వతి రవి, ఆకాశ వాణి న్యూస్ రీడర్ షరీఫ్, తదితరులు ఈ అవార్డులు పొందిన వారిలో ఉన్నారు. దుబాయ్ నిర్వహించిన కార్యక్రమంలో అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు, ప్రముఖ రచయిత, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్, తదితరులు చేతులు మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుబాయ్ కు చెందిన పారిశ్రామిక వేత్త తోట రామ్ కుమార్ నిర్వాహకులు డాక్టర్ రఫి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు రావెళ్ల రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మధు బాపు శాస్త్రి అవార్డును అందుకోవడం పట్ల పలువురు అభిమానులు అభినందించారు.

### ఫేస్ బుక్ పోస్టు కు స్పందించి

## బాధితుడికి రూ. 1.46 లక్షలు సాయం

**ధర్మపురి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** గత కొంత కాలంగా ఓ వ్యక్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, ధర్మపురికి చెందిన ఓ సామాజిక సేవకుడు సదరు




బాధితుడికి సాయం చేయాలని కోరుతూ ఫేస్ బుక్ లో పోస్ట్ చేయగా స్పందించిన దాతలు రూ. 1.46 లక్షలు సాయం అందించారు. పెద్దపెల్లి జిల్లా ఎలిగేడు గ్రామానికి చెందిన పూసాల స్వామికి భార్య ముగ్గురు కూతుళ్లు. భార్య భర్తలు కూలి పని చేసుకుంటుండగా, ముగ్గురు కూతుళ్లు చదువుకుంటున్నారు. స్వామికి కొన్ని నెల క్రితం క్యాన్సర్ సోదినట్లు నిర్ధారణ అయింది. క్యాన్సర్ వ్యాధి సోకిన నుండి స్వామి తన భార్య తల్లిదండ్రుల గ్రామమైన వెల్గటూర్ మండలం, పైడిపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. వీరి పరిస్థితి తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి స్వామి వైద్య కోసం, కూతుళ్ళ చదువు ఖర్చులకు సాయం చేయాలని ఫిబ్రవరి 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి స్వామి కూతురు బ్యాంక్ ఖాతా వివరాలు అందులో పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, కర్ణాటక కు చెందిన బళ్లారి మిత్రులు, ఇతర దాతలు కలిసి రూ.1. 46 లక్షలు సాయం అందించారు. దాతల సాయం నుండి భవిష్యత్ అత్యవసరాల కోసం రూ. 25 వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి, డిపాజిట్ బాండును ధర్మపురి యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ చేతుల మీదుగా పంపిణీ చేయించారు. మిగతా డబ్బులు స్వామి వైద్యం కోసం వాడుకుంటారని రమేష్ తెలిపారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**తరిగొప్పుల పిబ్రవరి 29 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రామచందర్ ఆధ్వర్యంలో బావి భారత పౌరులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని సదుద్దేశంతో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ పట్ల జిజ్ఞాసను పెంచేందుకుగాను





జాతీయ సైన్స్ సంబరాలు పాఠశాల ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లల్లోని ప్రతిభను వెలికి తీయడానికి నిత్యం జీవితంలో మానవులకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయి వాటిని సైన్స్ పద్ధతిలో పరిష్కరించినప్పుడే ప్రగతి సాధ్యమని, పాఠశాల నుంచి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థుల శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే దేశ అభివృద్ధి చెందని అప్పుడే విదేశాల కంటే ముందంజలో ఉంటామని తెలిపారు. సివి రామన్ సైన్స్ రంగంలో అత్యంత అద్భుతమైన సమస్యలను సునాయాసంగా చేదించి వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాల ముందు భారత దేశాన్ని శక్తివంతమైన దేశంగా చూపించారు. రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన రోజునే దేశవ్యాప్తంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. విద్యార్థులు తక్కువ ఖర్చుతో నిత్యజీవితంలో ఉపయోగించే వస్తువులతో సైన్స్ ప్రయోగం ముత్యాలను చేసి కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాను రవీందర్, గాదె జోసెఫ్, బేబీ, మచ్చ చిరంజీవిలు కట్ల యాదగిరి, మామది యూసఫ్, కొండ రజిని, ఆవుల అమర్నాథ్, ప్రజ్ఞాపురం ప్రవీణ్ కుమార్, ఆడెపు శ్రీనివాస్, కందగట్ల నీరజ సుల్తానా జంగబాబు తాటికొండ మహాలక్ష్మి జన్మ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి ఇంటర్నల్ మార్కుల ధ్రువీకరణ పూర్తి

### మండల వెరిఫికేషన్ టీం, ఎఫ్ఎల్ఎన్ ఎమ్మెన్వో మహేష్ నాయక్


**వేలేరు ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ సూచన మేరకు 2022-23 విద్యాసంవత్సరం మండలంలోని 10 తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్ ధ్రువీకరణ సోమ,



మంగళవారం రెండు రోజుల్లో పూర్తి చేసినట్లు మండల వెరిఫికేషన్ టీం సభ్యులు ఎమ్మెన్వో మహేష్ నాయక్, మహిపాల్ పట్నాయక్, వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండలం లోని 8 ప్రభుత్వ, ప్రయివేటు పాటశాలల్లో 302 మంది విద్యార్థులు 10 వ తరగతి చదువుతున్నారని. వారి ఇంటర్నల్ మార్క్స్ ధ్రువీకరణ పూర్తి చేసి ఆన్లైన్ చేయడానికి ఆమోదించడం జరిగిందన్నారు. ఇట్టి వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమర్పించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు, 10 వ తరగతి బోధించే ఉపాద్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## శరవేగంగా వినోదయసితం చిత్రీకరణ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఆయన మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ కలిసి నటించబోతున్న వినోదయ సిత్తం చిత్రానికి ప్రముఖ నటుడు దర్శకుడు అయిన సముద్రఖని డైరెక్షన్ వహించబోతున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం పవన్ కల్యాణ్ మార్చి వరకు కాల్షీట్లు ఇచ్చారు. ఊ క్రమంలోనే ఇటీవలే చిత్రీకరణ కూడా ప్రారంభం అయింది. టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే వచ్చే నెలలో ఎట్టి పరిస్థితుల్లో ఈ సినిమా షూటింగ్ పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. ఈ క్రమంలోనే శరవేగంగా చిత్రీకరణ పనులు నడుస్తున్నాయి. డైరెక్టర్ సముద్రఖని యాక్షన్ మోడ్ లోకి వెళ్లిపోయారు. ఎలా ఏం చేయాలో వివరిస్తూ.. షూటింగ్ ను త్వరత్వరగా పూర్తి చేసేస్తున్నారు. ఎక్కడా ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను తెరకెక్కించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సినిమాలో నటిస్తున్న నటీనటులంతా తమ తమ షెడ్యూళ్లలో భాగంగా షూటింగ్ స్పాట్ కు వచ్చేస్తున్నారు. తమిళంలో సూపర్ హిట్ అయిన వినోదయ సీతం అనే సినిమాకు రీమేక్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే తమిళ్ కూడా సముద్రఖనియే దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సాయి ధరమ్ తేజ్ లో పాటు కేతికా శర్మ, రోహిణి, బ్రహ్మానందం తనికెళ్ల భరణి సుబ్బరాజు ప్రియా ప్రకాష్ వారియర్ రాజా చెంబోలు నటించబోతున్నారు. వినోదయ సీతం తెలుగు వర్షన్ కు త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలు అందిస్తున్నారు. షూటింగ్ త్వరగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నారు. పవన్ కూడా ఈ సినిమాకు 20 రోజుల డేట్స్ మాత్రమే ఇచ్చారని సమాచారం. అయితే ఈ సినిమాలు వెను వెంటనే కంప్లీట్ చేసేసి ఆగస్టులో విడుదల చేసేందుకు మూవీ మేకర్స్ శాయశక్తుల కృషి చేస్తున్నట్లు సమాచారం. పవన్ కల్యాణ్ కు ఇతర సినిమాలు త్రివిక్రమ్ కు మహేష్ బాబు మూవీతో పాటు ఇతరులు అందరూ వారి వారి సినిమాలతో టైట్ షెడ్యూల్ లో ఉన్నారు. అందుకే ఈ సినిమాను త్వరత్వరగా కంప్లీట్ చేసేయాలని మూవీ మేకర్స్ అనుకుంటున్నారు.



## విజ్ఞాన్ నెక్స్ జెన్‌లో

# ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**హుజూరాబాద్ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట జెన్ పాఠశాలలో సర్ సివి రామన్, రామన్ ఎఫెక్ట్ ని కనుగొన్న రోజును పురస్కరించుకొని మంగళవారం రోజున ఘనంగా సైన్స్ దినోత్సవం, స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు ముఖ్య అతిథులు గా మండల విద్యాధికారి వెంకట నరసింహారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ హాజరయ్యారు. ఇందులో విద్యార్థులు తయారుచేసిన చార్టులు, మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా వచ్చిన ఎంఈఓ వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ సైన్స్ దినోత్సవం రోజున విద్యార్థులు తయారుచేసిన మోడల్స్, ప్రాజెక్టులు, పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తున్నాయని, ప్రస్తుత కాలంలో విద్యార్థులు మరింత కష్టపడితేనే మంచి ఫలితాలను సాధిస్తారని, సాధించాలనే కోరికతో చదవాలని, చదువు చెప్పిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సిఐ బొల్లం రమేష్ మాట్లాడుతూ.... పిల్లలందరికీ శ్రమ విలువ తెలపాలని, పిల్లలతో కొన్నిసార్లు ప్రేమగా, కొన్నిసార్లు కఠినంగా వ్యవహరించాలని, పిల్లలకు డబ్బుల విలువ తెలియజేయాలని, పిల్లలలో ఇన్నవేటివ్ థాట్స్ కలిగించేలా బోధించాలని, పాఠశాల టీచర్లు బోధించే విషయాన్ని సమర్థవంతంగా అర్థం చేసుకోవాలని కోరారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఇద్దరు కూడా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులమని, చిన్ననాటి నుండే చాలా కష్టపడి చదివి ఈ స్థితికి వచ్చామని, పిల్లలలో కష్టపడే తత్వం పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ కొండబత్తిని శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.






### డా. ప్రీతికి నివాళులర్పిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు

# కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న యువకులు

**గొల్లపల్లి ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** డా. ప్రీతికి నివాళు లర్పిస్తున్న ఆదర్శ ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు. డాక్టర్ ప్రీతి మృతికి కారకుడిని బహిరంగంగా ఉరితీయాలి. మెడికో విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి నాయక్ మృతికి కారకుడైన 'సైఫ్' ను పబ్లిక్ ప్రదేశంలో బహిరంగ ఉరితీయాలని విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు కుంభాకర్ అరుణ్ డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మెడికో మేలుకో విద్యార్థిని డాక్టర్ పి.టి. నాయక్ మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో మంగళవారం మన నివాళులర్పించారు. జగిత్యాల, ధర్మారం ప్రధాన రహదారిపై స్థానిక బస్టాండ్ లో విశ్వహిందూ పరిషత్ నాయకులు యువకులు ఆదర్శ పాఠశాల విద్యార్థులు, డాక్టర్ ప్రీతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి మృతికి కారకుడైన సైఫ్ ను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలను కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టి ఆడపిల్లలను, యువతులను, మహిళలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల శాఖ అధ్యక్షుడు కుమార్తె అరుణ్, రాష్ట్రీయ స్వయం సేవ సంఘం గొల్లపల్లి ఖ%శీ%డసహ్ అహన్యస్థ ప్రముఖ శ్రీ కోటి నీలకంఠం, కార్యదర్శి ఆవుల వెంకటేష్, నగర అధ్యక్షుడు నరేష్, మాటూరు విజయ్, అంకం రవి, రాజేందర్ పాల్గొన్నారు.



# తరిగొప్పులలో ప్రజా గోస బిజెపి భరోసా

**తరిగొప్పుల పిబ్రవరి 28 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా వాచ్యాతండా లో శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ కు శక్తి కేంద్ర ఇన్చార్జ్ మూడవతు రాజు నాయక్ అధ్యక్షత వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని 11 వేల శక్తి కేంద్రాల్లో మీటింగులు జరుపు కోవటం జరిగింది ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని జరుగుతున్న వైఫల్యాలను ప్రతి స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో ప్రజలకు వివరించడం, ప్రతి కార్నర్లో ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది పల్లెల్లోని ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించు కోవాలని ,కేసిఆర్ కుటుంబ పాలన వలన నిరుద్యోగ సమస్య ఏర్పడింది ఎన్నికల ముందు నిరుద్యోగ భృతి మూడు వేల 16 రూపాయలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. డ్వాక్రా మహిళలకు ఎన్నికల ముందు వడ్డీ లేని రుణాలను ఇస్తానని మోసం చేసినారు. రాష్ట్రంలో ప్రతి సంక్షేమ పథకాలలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని, ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ను మహిళలు వినియోగించుకోవాలని కేసిఆర్ మోసపూరిత మాటలకు మోసపోయి మరోసారి బిఆర్ఎస్ కు అధికారం కట్టబెడితే మనం బానిసలుగా మారడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండ ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎడెల్లి రాం నరసింహారెడ్డి, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి ప్రతాప్ ,మండల ఉపాధ్యక్షుడు కొనేరాజు, బూతు అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్ బిజెపి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# ప్రీతి మృతి పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజామంటలు):** జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు డాక్టర్. ప్రీతి మృతిపైసిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని జనగామ రైల్వే స్టేషన్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్,ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ మాజీ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ.... ఆడవాళ్ళ రక్షణ కలిపించటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కేసీఆర్ ఫామిలీ లో ఇలాంటి ఘటన జరిగితే పోలీసులు ఇలానే రియాక్ట్ అవుతారా అని ప్రశ్నించారు. కెటిఆర్ ట్వీట్ లు చేయటం కాదు. ఇలాంటి వాటి విషయంలో యాక్షన్ తీసుకోవాలని,కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థిని గిరిజన బిడ్డ ప్రీతి మరణం బాధాకరమని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రీతి మృతికి బాధ్యులైన వారిని విచారణ జరిపి నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చందన రెడ్డి యూత్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షుడు యండి మాజిద్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతిష్, వేముల మలేష్, జఫర్ షరీఫ్, జయ మల్లేశ్, పిట్టల రాజు, సుల్తాన్, గోవిందరెడ్డి, నోముల రాజు, బిర్రు సత్యనారాయణ, దేవర సత్తయ్య, యసోజ్ శ్రీనివాస్, వికలాంగుల సంఘము జనగామ జిల్లా నాయకులు మేకల సమ్మయ్య, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి ఫయాజ్, సౌద మహేష్, యండి అజం, బెజడి హరీష్, మునిగే నరేష్, మోటే మల్లేశ్, కసాని విజయ్, బొట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.






## తొలి తెలంగాణ చిత్రం బలగం

### 3న విడుదలకు సన్నాహాలు

రాజన్నసిరిసిల్ల జిల్లా నుంచి తొలి పెద్ద సినిమా 'బలగం' ప్రేక్షకుల ముందుకు రానుంది. సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్ చెందిన ఎల్దండి వేణు దర్శకత్వం వహించిన ఈ చిత్రం పల్లెటూరి వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నది. జిల్లాలోని పలు గ్రామాలలో షూటింగ్ నిర్వహించారు. దీంతో సుమారుగా 200 మందికి పైగా గ్రామస్తులు చిత్రంలో కనిపించబోతున్నారు. జిల్లాలో తొలి పెద్ద సినిమా అయిన బలగం మూవీ మార్చి 3న రిలీజ్ అయి ప్రేక్షకులకు ముందుకు రానుండటంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌కు చెందిన ఎల్దండి వేణు దర్శకత్వంలో ఈ చిత్రం రానున్నది. 1997లో సిరిసిల్ల మార్కెట్‌లో కూరగాయలు అమ్మిన వేణు ఎల్దండి కమెడియన్‌గా చిత్రసీమలో అడుగు పెట్టాడు. వేణు టిల్లుగా ప్రసిద్ధిగాంచాడు. తెలుగు పాపులర్ కామెడీ షో 'జబర్దస్త్'తో కమెడియన్‌గా ఇండస్ట్రీకి పరిచయ మయ్యాడు. అలా జబర్దస్త్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయి తన కామెడీ కిట్లతో అందర్నీ అలరించాడు. ఇండస్ట్రీలో తనకంటూ ఓ ముద్ర వేసుకుని అంచెలంచెలుగా ఎదుగుతున్నాడు. ఇప్పుడు మెగా ఫోన్ పట్టుకుని 'బలగం' అనే మూవీకి దర్శకత్వం వహించాడు. అచ్చ తెలంగాణ యాసలో ఈ చిత్రాన్ని రూపొందించాడు. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ సినిమా ప్రకృతి అందాలతో పాటు షూటింగ్‌కు అనువుగా ఉన్న ఓ పాత ఇంటిలో చిత్రీకరించారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో 50 రోజులపాటు ఈ చిత్రాన్ని రూపొందించారు. కోనరావుపేట మండలంలోని కొలనూర్, నాగారం, ధర్మారం, తంగళ్లపల్లి, అగ్రహారం, జిల్లెల్లతో పాటు పలు గ్రామాల్లోని ప్రశాంత వాతావరణంలో సినిమాలోని సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాలో 200 మందికి పైగా గ్రామస్తులు వివిధ సన్నివేశాల్లో నటించారు. బంధుత్వాలను కలిపే చిన్నచిన్న డైలాగులతో తొలిసారిగా నటించారు. దీంతో వారంతా తొలిసారిగా తెరపై కనబడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ యాసలో రూపొందిన ఈ సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నారు. సినీ రంగంలో తెలంగాణను ఒక మోడల్‌గా నిలిపేందుకు గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రాన్ని చిత్రీకరించారు. పల్లెటూరిలో మనుషుల మధ్య ఉండే ప్రేమానురాగాలు, బంధుత్వాలు, బంధు బలగాలపై 'బలగం' రూపొందించారు. ఈ సినిమా తెలంగాణ యాసలోనే సినిమా కొనసాగనుంది. దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష సమర్పణలో హర్షిత్‌రెడ్డి, హన్షిత ఈ సినిమాను నిర్మించగా, ప్రియదర్శి, కావ్య కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, తదితరులు ప్రధాన తారాగణంగా నటించారు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. కొత్త సినిమా కాన్సెప్ట్ సినిమాలను చేస్తూ కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో హర్షిత్, హన్షిత కలిసి నా పేరుతో ప్రొడక్షన్‌ను ఆరంభించినట్లు చిత్ర నిర్మాత దిల్‌రాజు తెలిపారు. ముఖ్యంగా భీమ్స్ సంగీతంలో కాసర్ల శ్యామ్ రాసిన పాటలు హృదయాలకు హత్తుకుంటాయని, ప్రతి ఒక్కరికీ తప్పకుండా నచ్చడంతో పాటు ఈ సినిమా విజయవంతమవుతుందన్న విశ్వాసం ఉందని దిల్‌రాజు అన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్ అవార్డులకు దూరంగా ఎన్టీఆర్

ప్రస్తుతం అంతర్జాతీయ వేదికలపై ఆర్‌ఆర్‌ఆర్ హవా నడుస్తుంది. ఇటీవలే గోల్డెన్ గ్లోబ్ అవార్డు అందుకుని చరిత్ర సృష్టించిన ఆర్‌ఆర్‌ఆర్ ఇప్పుడు ఆస్కార్ రేసుకు సిద్ధమైంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో ఆర్‌ఆర్‌ఆర్ నుంచి నాటు నాటు పాట ఆస్కార్ ఫైనల్ నామినేషన్స్‌లో చోటు దక్కించుకుంది. ఈ అవార్డుల ప్రధానోత్సవం మార్చి 12న జరుగనుంది. ఇకపోతే ఆర్‌ఆర్‌ఆర్ హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్(హెచ్‌సీఏ) అవార్డుల్లో ఏకంగా 5 అవార్డులను ట్రిపుల్‌ఆర్ గెలుచుకుంది. బ్లాక్‌పాంథర్, టాప్‌గన్, బ్యాట్‌మ్యాన్, ది వుమెన్ కింగ్ వంటి హాలీవుడ్ సినిమాలను వెనక్కి నెట్టి ఆర్‌ఆర్‌ఆర్ విజేతగా నిలిచింది. ఈ అవార్డుల ప్రధానోత్సవానికి దర్శకుడు రాజమౌళితో పాటు రామ్‌చరణ్, కార్తికేయ, ఎమ్.ఎమ్ కీరవాణి, కే.కే సెంథిల్‌కుమార్ హాజరయ్యారు. కానీ తారక్ మాత్రం ఈ కార్యక్రమానికి వెళ్లలేదు. దాంతో తారక్ అభిమానులు హెచ్‌సీఏను ట్యాగ్ చేస్తూ ఎన్టీఆర్‌ను పిలవలేదా? అంటూ పోస్టులు పెట్టారు. కాగా తాజాగా హెచ్‌సీఏ ఈ ట్వీట్స్‌పై స్పందించింది. తారక్ రాకపోవడానికి కారణాలను తెలిపింది. ఈ అవార్డుల కార్యక్రమానికి తారక్‌ను పిలిచామని, కానీ తారక్ ఇండియాలో ఓ సినిమా షూటింగ్ కారణంగా రాలేక పోయాడని హెచ్‌సీఏ తెలిపింది. అంతేకాకుండా తన సోదరుడు తారకరత్న మరణించడంతో షూటింగ్ కూడా నిలిపివేశారని వెల్లడించింది. అయితే త్వరలోనే ఈ అవార్డును ఎన్టీఆర్‌కు అందజేస్తామని, మీ అందరి ప్రేమాభిమానాలకు ధన్యవాదాలు అంటూ ట్వీట్ చేసింది. దీంతో ఎన్టీఆర్ హెచ్‌సీఏ అవార్డుల కార్యక్రమానికి వెళ్లకపోవడంపై ఫ్యాన్స్‌కు ఫుల్ క్లారిటీ వచ్చేసింది.

## సామజవరగమనతో వస్తోన్న శ్రీవిష్ణు

ఫలితం ఎలా ఉన్నా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకోవడంలో శ్రీవిష్ణు ముందు వరుసలో ఉంటాడు. జయాపజాయలతో సంబంధంలేకుండా ప్రేక్షకులకు కొత్త తరహా కథలను పరిచయం చేస్తుంటాడు. కెరీర్ మొదటి నుండి శ్రీవిష్ణు విభిన్న జానర్లో సినిమాలను చేస్తూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. కాగా గతేడాది ఆయన నటించిన 'అల్లూరి' విడుదలై పాజిటీవ్ టాక్ తెచ్చుకుంది. కానీ కమర్షియల్ సక్సెస్ సాధించలేకపోయింది. ప్రస్తుతం శ్రీవిష్ణు 'వివాహ భోజనంబు' ఫేమ్ రామ్ అబ్బరాజుతో సామజవరగమన అనే సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేశారు. గ్లింప్స్‌తోనే మేకర్స్ సినిమా ఎలా ఉంటుందో కాస్త క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రేమించి పెళ్లి చేసుకునే వాళ్లకి పలు ప్రాబ్లమ్స్ ఉంటాయన్న మాట వాస్తవం. కానీ ఈ సినిమాలో మాత్రం శ్రీవిష్ణు ఎవ్వరికి లేని వింత ప్రాబ్లమ్ ఫేస్ చేస్తున్నట్లు తెలుస్తుంది. మరీ ఆ వింత ప్రాబ్లమ్ ఏంటో తెలియాలంటే సినిమా వచ్చే వరకు వేచి చూడాల్సిందే. అగ్ర నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్ రూపొందించిన సినిమా కావడంతో క్వాలిటీ విషయంలో రాజీ పడినట్లు కనిపించలేదు. ఫస్ట్ ప్రేమ్ నుండి లాస్ట్ ఫ్రేమ్ వరకు గ్లింప్స్ చాలా రిచ్‌గా కనిపించింది. గోపి సుందర్ మ్యూజిక్ కూడా ఫ్రెష్‌గా ఉంది. ఇక గ్లింప్స్‌లో ప్రేమించి పెళ్లి చేసుకునే వాళ్లకి కాస్ట్ ప్రాబ్లమ్ వస్తుంది లేదా క్యాష్ ప్రాబ్లమ్ వస్తుంది. కానీ నాకేంట్రా ఎవరకీ రాని వింత ప్రాబ్లమ్ వచ్చింది అంటూ శ్రీవిష్ణు చెప్పే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో విష్ణుకు జోడీగా బిగిల్ ఫేమ్ రెబా మోనికా జాన్ నటిస్తుంది. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. గోపి సుందర్ స్వరకల్పనలో రూపొందుతున్న ఈ సినిమా వేసవిలో హాస్యపు విందులు వడ్డించడానికి ముస్తాబవుతుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com